జాతీయ దినపత్రిక

Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :100 పేజీలు 8 వెల : 5 మంగళవారం 06 జనవరి 2026

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను



జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV

Contact : 94401 40418, 63038 17489



## పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తున్నాం

ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి లేఖ రాశాం

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

2లో..



## 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

రైతుల ఖాతాల్లో 9 వేల 300 కోట్ల రూపాయలు జమ

వైసీపీ దళారీ వ్యవస్థతో రైతులకు అనేక ఇబ్బందులు

పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

2లో..




### గ్యాస్ లీక్ ఘటనపై చంద్రబాబు ఆరా తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశం

2లో..

## తెలుగు రాష్ట్రాల మధ్య విభేదాలు

# సరికాదు



- ప్రపంచంలో తెలుగుజాతి నంబర్ వన్‌గా ఉండాలి
- ఎన్టీఆర్ వచ్చాకనే ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు రాక
- కాళేశ్వరం కట్టినా తాము అడ్డుచెప్పలేదు
- వృథా జలాలనలు ఉపయోగిస్తేనే మేలు
- కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు నేనే పూర్తి చేశా
- ఆంధ్రప్రదేశ్ సింఎం చంద్రబాబు వెల్లడి

గుంటూరు: తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. ప్రపంచంలో తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలని వ్యాఖ్యానించారు. దీనికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. తెలుగు జాతి నెంబర్ వన్‌గా ఉండాలంటే... మనలో ఐకమత్యంగా ఉండాలని చెప్పుకొచ్చారు. తెలుగు ప్రజలకు రెండు రాష్ట్రాలు ఉన్నా... తెలుగే మాతృభాష అని తెలిపారు. రెండు రాష్ట్రాలు కలిసి ఉంటే ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ సీఎం అయ్యాకే... సాగర్ జలాలను ఉపయోగించుకునేలా ఎస్ఎల్బీసీ, ఎస్ఆర్బీసీ ప్రాజెక్టులు తెచ్చారని ప్రస్తావించారు. సోమవారం గుంటూరు జిల్లాలో జరిగిన తెలుగు మహాసభ లో పాల్గొని ప్రసంగించారు సీఎం చంద్రబాబు. కల్వకుర్తి లిఫ్ట్, ఏఎమ్మార్ ఎత్తిపోతల, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను తాను పూర్తి చేశానని స్పష్టం చేశారు. కృష్ణా డెల్టా మోడరైజేషన్ పేరుతో నీటిని పొదుపు చేసి... ఆ నీటిని తెలంగాణకు కేటాయించి బీమా లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తి చేశామని వెల్లడించారు. గోదావరి నదిపై గుత్ప, అలీసాగర్, దేవాదుల ఎత్తిపోతల వంటి పథకాలను చేపట్టామని వివరించారు. ఆంధ్ర ప్రాంతంలో చాగల్‌నాడు, పుష్కర, తాటిపూడి వంటి లిఫ్ట్ ప్రాజెక్టులు తీసుకువచ్చామని తెలిపారు. పట్టిసీమ ప్రాజెక్టుతో కృష్ణా డెల్టాకు నీరిచ్చామని అన్నారు. విభజన తర్వాత కేంద్ర ప్రభుత్వం పోలవరానికి ప్రత్యేక నిధులు ఇచ్చిందని వివరించారు, ప్రత్యేక చట్టం రూపొందించిందని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.గతేడాది సుమారు కృష్ణా, గోదావరి నదులనుంచి6,282 టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోదావరి నీళ్లు పుష్కలంగా ఉన్నాయని అన్నారు. గోదావరి నీళ్లను తెలంగాణ వాడుకున్నా తాను ఏనాడు అడ్డు చెప్పలేదని స్పష్టం చేశారు. విభజన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినా అభ్యంతరం చెప్పలేదని అన్నారు. ప్రతి ఏడాది గోదావరి నుంచి సముద్రంలోకి మూడువేల టీఎంసీల నీళ్లు వృథాగా పోతున్నాయని చెప్పుకొచ్చారు. కృష్ణా-గోదావరి నదులు అనుసంధానం జరుగుతుందని వెల్లడించారు. ఏపీలోని నదులన్నింటినీ అనుసంధానించాలని సూచించారు.

తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు ఉండకూడదని అన్నారు. ఇది రాజకీయ వేదిక కాదు కాబట్టి... అన్ని మాట్లాడటం లేదని అన్నారు..ఐక్యత గురించే తాను మాట్లాడతానని చెప్పుకొచ్చారు.



## విద్యాశాఖ ఉన్నతాధికారుల తీరుపై సీరియస్

కోర్టులతో ఘర్షణ పడాలని చూస్తున్నారా?

హైకోర్టు తీవ్ర ఆగ్రహం

2లో..




## బంగ్లాలో ఆగని హిందువుల హత్య

మరో యువకుడిని కాల్చి చంపిన దుండగులు

2లో..



# వ్యక్తిగా వెళుతున్నా.. శక్తిగా తిరిగి వస్తా

పార్టీ అధినేత కేసీఆర్‌ను విమర్శిస్తే పెద్ద నాయకులు ఎందుకు మాట్లాడటం లేదంటూ కవిత సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్‌ను కాపాడుకోలేని పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత? అని అన్నారు. హరీష్ రావు అవినీతి పరుడంటూ కవిత ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ రాజ్యాంగం పెద్ద జోక్ అని సెటైర్లు వేశారు. పార్టీ నడిపే పద్ధతి ఇది కాదని.. నైతికత లేని పార్టీ బీఆర్ఎస్ అంటూ శాసనమండలి సాక్షిగా దుమ్మెత్తిపోశారు. కనీసం సంజాయిషీ కూడా అడగకుండా తనను సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. 'నా ఇద్దరి కొడుకుల మీద ఒట్టు వేసి చెప్తోన్న.. బీఆర్ఎస్‌తో నాది ఆస్తుల పంచాయితీ కాదు.. ఆత్మగౌరవ పంచాయితీ' అని కవిత స్పష్టం చేశారు.

- బిఆర్ఎస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు
- ప్రశ్నిస్తే..కారణం లేకుండా బయటకు పంపారు
- హరీష్ రావు అవినీతికి అంతు లేదు
- సిద్దిపేట తదితర కలెక్టరేట్లు ఒక్క వానకే కూలాయి
- కింది నాయకులు దురాగతాలను పట్టించుకోని కెసిఆర్
- ఇదే నాచివరి ప్రసంగం అంటూ మండలిలో భావోద్వేగంతో కన్నీరు
- కొత్త రాజకీయ వేదిక రాబోతోందంటూ పార్టీపై కవిత వెల్లడి

2లో..



## జలప్రవేశం చేసిన సముద్ర ప్రతాప్' నౌక

### గోవాలో ప్రారంభించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్

2లో..

# వరద జలాల పేరుతో అసలు జలాలకు ఎసరు

- 480 టీఎంసీలకు మించి వాడుకునేందుకు ఏపీ ప్రయత్నం
- సుప్రీంలో తెలంగాణ వాదనలు



2లో..

తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రమని, అనేక ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. వరద జలాలు అనేది ఎక్కడా లేదని అన్నారు. ముఖ్యంగా గోదావరి నదిలో తెలంగాణకు ఉన్న 968 టీఎంసీల నీటి వాటాకు ఈ ప్రాజెక్టు వల్ల ముప్పు పొంచి ఉందన్నారు. కేంద్ర జల సంఘం ఇచ్చిన ఆదేశాలను కూడా ఏపీ పట్టించుకోవడం లేదు అని సింఘ్వీ వాదించారు.



## మంత్రులుతో కలిసి బస్సులో సిఎం ప్రయాణం

హైదరాబాద్:సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ బస్సులో బస్సులో ప్రయాణించారు. శాసనసభ సమావేశాల అనంతరం అసెంబ్లీ నుంచి బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్ వరకు మంత్రులతో కలిసి ఆయన బస్సులో ప్రయాణం చేశారు. ప్రసాద్ ల్యాబ్స్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించిన 'ఫులే' సినిమాను మంత్రులు, సీనియర్ నేతలతో కలిసి సీఎం వీక్షించారు.



2లో..

### ఐనవోలు బ్రహ్మోత్సవాలకు సిఎంకు ఆహ్వానం



2లో..

## తెలంగాణలో విద్యావ్యవస్థ చిన్నాభిన్నం

నాటి బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ విధానాలే కారణం

ఎబివిపి మహాసభల్లో కేంద్రమంత్రి బండి సంజయ్

# విద్యాశాఖ ఉన్నతాధికారుల తీరుపై సీరియస్

అమరావతి:విద్యాశాఖలోని ఉన్నతాధికారుల వ్యవహారశైలిపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీరియస్ అయింది. కోర్టు ఉత్తర్వులంటే విద్యాశాఖ అధికారులకు కనీస మర్యాద లేకుండా పోయిందంటూ కాస్తా ఘాటుగా వ్యాఖ్యానించింది. పవర్ ఫుల్ వ్యక్తుల కింద పనిచేస్తునందున ఎవరు ఏమి చేయలేరనే
భావనతో ఉన్నట్లు ఉన్నారని ఉన్నతాధికారుల తీరుపై హైకోర్టు అభిప్రాయపడింది. ప్రస్తుత ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు.. కోర్టుతో ఘర్షణ పడాలని ఆశిస్తున్నారా? అంటూ నిలదీసింది. ఆలోచన అదే అయితే.. ఎలా డీల్ చేయాలో తమకు తెలుసునంటూ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో తదుపరి విచారణ నాటికి కోర్టుకు హాజరు కావాలంటూ ఐఏఎస్ అధికారి బి.శ్రీనివాసరావును ఆదేశించింది. సదరు ఐఏఎస్ అధికారికి సోమవారం హైకోర్టు నోటీసులు జారీ చేసింది. సింగిల్ జడ్జి ఉత్తర్వులను అమలు చేయకపోవడంపై ఏపీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్‌పై కోర్టు ధిక్కరణ కేసును సుమోటోగా తీసుకుంది. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పార్ట్ టైమ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లుగా పనిచేస్తున్న తమను అర్ధాంతరంగా తొలగించడాన్ని సవాల్ చేస్తూ బాధితులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వారిని కొనసాగించాలని సింగిల్ జడ్జ్ ఇచ్చిన ఆదేశాలను 2024 జనవరిలో ధర్మాసనం ముందు అధికారులు అప్పీల్ చేశారు. ఈ ఉత్తర్వులను అమలు చేస్తామని గత విచారణ సందర్భంగా ప్రభుత్వ న్యాయవాది హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని కోర్టుకు పిటిషనర్ల తరఫు న్యాయవాది గుర్తు చేశారు. దాంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక విజయనగరం అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ చేసిన తప్పునకు స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్‌ను బాధ్యుడిగా చేయడం సరికాదని ప్రభుత్వం తరఫు న్యాయవాది రామచంద్రరావు కోర్టులో తన వాదనలు వినిపించారు. ఉన్నతాధికారి ఆదేశాలు ఇవ్వడమే కాదు... వాటిని అమలు చేయాల్సిన అవసరం కూడా ఉందని ఈ సందర్భంగా హైకోర్టు వ్యాఖ్యానించింది. అనంతరం ఈ కేసు విచారణను నెల రోజులకు ఏపీ హైకోర్టు వాయిదా వేసింది.

# వరద జలాల పేరుతో అసలు జలాలకు ఎసరు



న్యూఢిల్లీ: గోదావరిలో వరద జలాల పేరుతో అసలు జలాలకు ఎసరు పెట్టాలని ఏపీ ప్రయత్నిస్తోందని సుప్రీంకోర్టులో తెలంగాణ తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఏపీ నిర్మిస్తున్న పోలవరం -నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టు కేసు విచారణ సోమవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వం లోని ధర్మాసనం ఎదుట జరిగింది. తెలంగాణ తరఫున సింఘ్వీ వాదనలు వినిపిస్తూ.. నల్లమల సాగర్ ద్వారా గోదావరి జలాల్లో అవార్డు ప్రకారం కేటాయించిన 480 టీఎంసీలకు మించి వాడుకునేందుకు ఏపీ ప్రయత్నిస్తోందన్నారు. వరద జలాల పేరుతో నీటిని తరలించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 200 టీఎంసీలు తరలించేందుకు ఏపీ ప్రయత్నిస్తు న్నదని చెప్పారు. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రమని, అనేక ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. వరద జలాలు అనేది ఎక్కడా లేదని అన్నారు. ముఖ్యంగా గోదావరి నదిలో తెలంగాణకు ఉన్న 968 టీఎంసీల నీటి వాటాకు ఈ ప్రాజెక్టు వల్ల ముప్పు పొంచి ఉందన్నారు. కేంద్ర జల సంఘం ఇచ్చిన ఆదేశాలను కూడా ఏపీ పట్టించుకోవడం లేదు అని సింఘ్వీ వాదించారు. ఈ ప్రాజెక్టుపై తక్షణమే స్టే ఇవ్వాలని కోరారు. ఏపీ తరఫున ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ.. ఈ ప్రాజెక్టు ఇంకాప్రాథమిక దశలోనే ఉందని, కేవలం డీపీఆర్, సర్వేల కోసం మాత్రమే టెండర్లు పిలుస్తున్నా మని ఆయన స్పష్టం చేశారు. నా ఇల్లు నేను కట్టుకుంటే పక్కవారికి అభ్యంతరం ఏంటీ అనే ఆసక్తికరమైన ఉదాహరణతో రోహత్గి తన వాదన వినిపించారు. రాయలసీమ వంటి కరవు ప్రాంతాలకు నీటిని అందించడమే తమ లక్ష్యమని ఇందులో ఎలాంటి ఉల్లంఘనలు లేవని స్పష్టం చేశారు. సముద్రంలోకి వృథాగా పోతున్న జలాలను వాడుకోవడమే తమ ఉద్దేశమని తెలిపారు. ఇరు వర్గాల వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించుకునే అవకాశాలను పరిశీలించాలని సూచిస్తూ తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేశారు. అయితే ఏపీ ఉల్లంఘనలకు పాల్పడటానికి సిద్ధమైందనేది ఆరోపణ అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. కమిటీ ఏర్పాటు చేశారని మీరే చెబుతున్నారని, అన్ని విషయాలపై నివేదిక ఇవ్వనీయండని తెలంగాణ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సుప్రీంకోర్టు సూచించింది. సివిల్ సూట్‌లో జోక్యం చేసుకుని నిలుపుదల చేసే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా? అని సీజేఐ ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమకు మధ్యంతర ఉపశమనం కల్పించాలని సింఘ్వీ కోరారు. ఏపీ కేవలం ప్రాజెక్టు నివేదిక కోసమే టెండర్లు పిలవాలని చూస్తోందని సీజేఐ అన్నారు. జాతీయ ప్రాజెక్టుల విషయంలో కేంద్రానికి న్యాయ పరిధి ఉంటుందన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా ఎందుకు పరిష్కరించుకోకూడదని సీజేఐ సూచించారు. ఆంధ్రప్రదేశ్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టు నివేదికపై అభ్యంతరం ఏంటి? నా
ఇల్లు - నేను కట్టుకోవాలనుకుంటే మీకు అభ్యంతరం ఏంటి? నా భూభాగంలో చేపట్టే ప్రాజెక్టు నివేదిక తయారు చేసుకుంటే అభ్యంతరం ఎందుకో? సీమలో కరవు ప్రాంతానికి నీటిని తీసుకెళ్లడానికే ప్రాజెక్టు ప్రతిపాదన.
ఎక్కడా.. ఏ ఉత్తర్వులు, తీర్పులు ఉల్లంఘనలు ఈ ప్రాజెక్టులో లేవు' అని రోహత్గి వాదించారు. పరివాహక ప్రాంత రాష్ట్రాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా సీజేఐ సూచించారు. అయితే, ఈ ప్రాజెక్టు వల్ల ఏ ఒక్క రాష్ట్రానికి నష్టం జరగదని ముకుల్ రోహత్గి వాదించారు. తెలంగాణ మాత్రం గోదావరిపై వందల ప్రాజెక్టుల నిర్మిస్తోందని ఏపీ తరఫున మరొక న్యాయవాది జగదీప్ గుప్తా వాదనలు వినిపించారు. ఇరు వాదనలు విన్న సుప్రీంకోర్టు తదుపరి విచారణను ఈ నెల 12కు వాయిదా వేసింది. అందరి అభిప్రాయాలతోనే తదుపరి విచారణ కొనసాగిస్తామని సీజేఐ వెల్లడించారు.

# 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

అమరావతి: రాష్ట్ర వ్యాప్తంగా ఎవరూ ఊహించని విధంగా ఈరోజు కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధాన్యం కొనుగోలు జరుగుతోందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సోమవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అన్నది ఓ చరిత్ర అని చెప్పుకొచ్చారు. రాష్ట్ర చరిత్రలో ఇలాంటిది ఏనాడూ జరగలేదని
తెలిపారు. ఈరోజు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని వెల్లడించారు. క్షేత్రస్థాయిలో వైసీపీ ప్రభుత్వం దళారీ వ్యవస్థను పెట్టి రైతులను అనేక ఇబ్బందులు పెట్టిందని ఈరోజుకీ రైతులు చెబుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జగన్మోహన్ రెడ్డి నేర్చుకోవాలని హితవుపలికారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతాంగం సంక్రాంతి, ఉగాది కూడా జరుపుకోలేని పరిస్థితి ఏర్పడిందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని పండగలను రాష్ట్రంలో రైతులు సంతోషంగా జరుపుకుంటున్నారన్నారు. గతంలో 6 నెలలు, 9 నెలల వరకు రైతులకు పేమెంట్లు చేసేవారు కాదని.. రైతుల ప్రభుత్వం మాదని అబద్దాలు చెప్పుకుంటూ పరిపాలించారని వ్యాఖ్యలు చేశారు. పరిపాలన చేతకాక వ్యవస్థను దుర్మార్గంగా వారి స్వలాభం కోసం ఉపయోగించు కున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ ఖరీఫ్‌లో 9 వేల 300 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో 24 గంటల్లోపే జమచేశామని చెప్పారు. ఇది ఎవరు ఊహించిన విధంగా చేశామని మంత్రి అన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఒక భద్రత ఒక నమ్మకాన్ని కూటమి ప్రభుత్వం కలిగించిందన్నారు. రైతులు ధైర్యంగా ప్రభుత్వానికి ధాన్యాన్ని అమ్ముకోగలం అనే నమ్మకాన్ని కూటమి ప్రభుత్వంలో కల్పించామని తెలిపారు. రైస్ మిల్లర్స్ ఎవరైనా పొరపాట్లు చేస్తే ఖచ్చితంగా వారి పైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎప్పుడైనా ఆరు నెలలలోపు రైతాంగానికి డబ్బులు వేశారా అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోలు చేసి బకాయిలు వదిలేసి వెళ్ళిపోయే వారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి చేసిన బకాయిలు 16 వందల 74 కోట్ల రూపాయలను కూటమి ప్రభుత్వం వచ్చాక రైతాంగానికి బకాయిలు తీర్చిందని తెలిపారు.

## జలప్రవేశం చేసిన సముద్ర ప్రతాప్' నౌక



గోవాలో ప్రారంభించిన రక్షణమంత్రి రాజ్‌నాథ్

పనాజీ: సముద్ర జలాల్లో కాలుష్యాన్ని నియంత్రించే అధునాతన సాంకేతికతతో దేశీయంగా తయారు చేసిన 'సముద్ర ప్రతాప్' నౌకను కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జలప్రవేశం చేయించారు. గోవా షిప్‌యార్డులో సోమవారం నాడు ఈ కార్యక్రమం జరిగింది. 114 మీటర్ల హైబ్రిడ్ పొల్యూషన్ కంట్రోల్ నౌకను ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా గోవా షిప్‌యార్ట్ లిమిటెడ్ నిర్మించింది. సముద్ర జలాల్లో కాలుష్యాన్ని, ముఖ్యంగా చమురు వ్యర్థాలను నిర్మూలించేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం ఇందులో ఉంది. ఇందులో 60 శాతానికి పైగా స్వదేశీ పరికరాలను వినియోగించారు. మారిటైం సవాళ్లను ఎదుర్కొనే రీతిలో సముద్ర ప్రతాప్ యుద్ధ నౌకను తయారు చేసినట్టు రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా తెలిపారు. మారిటైం పొల్యూషన్, ఫైర్ ఫైటింగ్, సముద్ర, పర్యావరణ రక్షణతోపాటు కోస్తా తీరప్రాంతాల్లో పెట్రోలింగ్ సైతం నిర్వహిస్తుందన్నారు. వాతావరణ మార్పులను ఎదుర్కొంటున్న తరుణంలో మెరైన్ బయోడైవర్సిటీని పరిరక్షించడం మన నైతిక బాధ్యత అని అన్నారు. భవిష్యత్తులో తయారు చేసే నౌకల్లో 90 శాతం స్వదేశీ సాంకేతికతను వాడేలా ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు.

# తెలంగాణలో విద్యావ్యవస్థ చిన్నాభిన్నం



హైదరాబాద్:బీఆర్ ఎస్ పదేళ్ల పాలనలో, కాంగ్రెస్ రెండేళ్ల పాలన ఫలితంగా
తెలంగాణలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ చిన్నాభిన్నమైందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో 6 వేల స్కూల్స్ మూసివేస్తే కాంగ్రెస్ పాలనలో వాటిని తెరవకపోగా ఒక్క ఏడాదిలోనే 1500 స్కూల్స్ మూసివేశారని చెప్పారు. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామని గాలికొదిలేశారని, ఫీజు రీయంబర్స్ మెంట్ రాక కాలేజీలు మూతపడుతున్నా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం తాము మద్దతిచ్చినా కొన్ని కాలేజీ యాజమాన్యాలు మాత్రం ప్రభుత్వానికి భయపడి రాజీ పడుతున్నాయన్నారు. ఫీజు రీయంబర్స్ మెంట్ విషయంలో విద్యార్థులను ఇబ్బంది పెడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రాష్ట్రంలో విద్యా సమస్యలపై ఏబీవీపీ చేస్తున్న ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ శంషాబాద్ లోని ఎస్సాస్సార్ కన్వెన్షన్ లో సోమవారం ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. ఈ సభలకు రాష్ట్ర విద్యార్థి పరిషత్ అధ్యక్షులు హెచ్ సీయూ ప్రొఫెసర్ రావుల క్రిష్ణ, కార్యదర్శి రాంబాబు, కర్నె రామచందర్, గీతాసింగ్, భీమనపల్లి శ్రీకాంత్ హాజరైన ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా పానగల్ కు చెందిన సామాజిక కార్యకర్త, హెచ్ఐవీ బాధితులకు, వారి పిల్లలకు అనేక రకాలుగా సేవలందిస్తున్న భీమనపల్లి శ్రీకాంత్ కు 'జనమంచి గౌరీశంకర్ జీ యువ పురస్కార్ ను' కేంద్ర మంత్రి అందజేశారు. అనంతరం మహాసభలను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగం చేశారు.
ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభల సందర్భంగా 'జనమంచి గౌరీశంకర్ జీ' యువ పురస్కార్ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉంది. జనమంచి గౌరీశంకర్ జీ వ్యక్తి. విద్యార్థులకు ఐకాన్. ఇంటిపేరును సార్థకం చేసుకున్న జనం మనిషి గౌరీజీ. ఏబీవీపీయే ఆయన జీవితం. బాల్యం నుండి చనిపోయేదాకా ఏబీవీపీకే సిద్ధాంతాలకే అంకితమైన నాయకుడు. ఉమ్మడి ఏపీలో విద్యార్థి పరిషత్ ను అంచెలంచెలుగా ఎదిగేలా చేసిన వ్యక్తి గౌరీజీ. విద్యార్థి నాయకులకు శిక్షణ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. క్యాపిటేషన్ ఫీజులకు వ్యతిరేకంగా, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం అనేక రూపాల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించారు. 1983లో నక్సల్స్‌కు వ్యతిరేకంగా తొలి ఉద్యమం ప్రారంభించిన ఏబీవీపీ నాయకుడు గౌరీశంకర్ జీ. ఉగ్రవాదంపై కూడా విద్యార్థులను చైతన్యం చేశారు. ఆర్టికల్ 370 రద్దు, అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోసం పోరాడారని బండి సంజయ్ గుర్తు చేశారు. ఏబీవీపీ కార్యకర్తలు, బీజేపీ నాయకులు, జనసంఘ్ నాయకులు మాత్రమే 370 ఆర్టికల్ కోసం పోరాడారు. శ్యామాప్రసాద్ ముఖర్జీ వంటి వారు బలిదానం చేశారు. వారి త్యాగాలు వృధా పోకూడదనే మోదీ ప్రభుత్వం 370 ఆర్టికల్ ను రద్దు చేశారు. అట్లాగే అయోధ్య రామమందిరంలో కరసేవకుల త్యాగాలు, బలిదానాలు వృథా కావొద్దని రామ మందిరాన్ని నిర్మించిన ఘనత మోదీ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ దేశంలో ఎలాంటి సమాజం నిర్మాణం కావాలో ఒక్కసారి ఆలోచించాలని కోరుతున్నా. పదేళ్ల బీఆర్ఎస్, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో క్లాస్ రూముల్లో చీకటి రాజ్యమేలుతోంది. స్కూళ్లో టీచర్ లేడు. టాయిలెట్లు లేవు. బెంచ్ లు లేవు. అయినా ఈ ప్రభుత్వానికి సిగ్గు కూడా లేదు. ఒక ప్రభుత్వం విఫలమైతే ఒక ఎన్నిక పోతుంది. విద్య విఫలమైతే ? ఒక తరం పోతుంది! కాంగ్రెస్ రెండేళ్ల పాలనతో రెండు తరాలు నష్టపోయేంతగా విద్యా వ్యవస్థ ఛిన్నాభిన్నమైం దని అన్నారు. కాంగ్రెస్ ను గెలిపించిన పాపానికి వేలాది టీచర్ పోస్టులు ఇంకా ఖాళీగా ఉన్నాయి. స్కావెంజర్స్ లేక ఊడ్చేవాడు లేక స్కూళ్లు అల్లాడుతున్నాయి. టీచర్లు, సౌకర్యాలేక పోవడంతో ఒక్క ఏడాదిలోనే (2024-25 విద్యా సంవత్సరంలో) రాష్ట్రంలో 2 వేల 81 ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా చేరలేదు. బీఆర్ఎస్ పాలనలో మూసివేసిన 6 వేల పాఠశాలలను తెరిపిస్తామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ పార్టీ?అధికారంలోకి వచ్చాక ఆ పని చేయకపోగా.. దాదాపు 1500 స్కూల్స్ ను మూసివేశారు. ప్రతి విద్యార్థికి 5 లక్షల భరోసా కార్డు ఇస్తామన్నారు. పోస్ట్ కార్డు కూడా ఇయ్యలే. ప్రతి విద్యార్థికి ఇంటర్నెట్, వైఫై సౌకర్యం కల్పిస్తామన్నారు. కరెంట్, నీళ్లు, సరైన తిండికి దిక్కులేక హాస్టల్ విద్యార్థులు అల్లాడుతూ ఫుడ్ పాయిజన్ తో వందలాది మంది చనిపోతున్నా గాలికొదిలేసినోళ్లు ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తామని చెప్పడం సిగ్గు చేటన్నారు. 18 ఏళ్లు దాటిన యువతులకు స్కూటీ ఇస్తామన్నారు. ఊసే లేదు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు టెన్త్ పాసైతే రూ.15 వేలు, ఇంటర్ చేస్తే రూ.25 వేలు, డిగ్రీ చేస్తే రూ.50 వేలు, పీజీ చేస్తే రూ.లక్ష ఇస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చి మోసం చేశారని బండి విమర్శలు గుప్పించారు. గత నాలుగేళ్లుగా ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులు చెల్లించకపోవడంతో దాదాపు రూ.10 వేల కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ఫలితంగా గత మూడేళ్లలో వందలాది కాలేజీలు మూతపడ్డాయి. ప్రైవేట్ కాలేజీ యాజమాన్యాలు పలుమార్లు నావద్దకు వచ్చినా వారికి మద్దతుగా పోరాటం చేస్తానని చెప్పిన. ఫీజు రీయంబర్స్ మెంట్ కోసం మేం యుద్ధం చేస్తుంటే.. కాలేజీ యాజమాన్యాలు వెనకడుగు వేసి రాజీపడి విద్యార్థులను ఇబ్బంది పెడుతున్నాయి. ఏబీవీపీ మద్దతిస్తే రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయంబర్స్ మెంట్ పై దిగొస్తుందని కాలేజీ యాజమాన్యాలే చెబుతున్నాయంటే? ఏబీవీపీ అంటే ఏమిటో అర్ధం చేసుకోవాలి. దురదృష్టవశాత్తు ఏబీవీపీ చేసే ఉద్యమాలను ప్రజల్లోకి వెళ్లడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏడాది వ్యవధిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ భర్తీ చేస్తామని చేయలేదు. ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అమలు చేయడం లేదు. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదు. ప్రతి జిల్లాకు రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేస్తామని హామీ
ఇచ్చి, సాంపుల్ ఇంప్లిమెంటేషన్‌కే పరిమితమయ్యింది. ప్రైవేటు సెక్టారులోని ఉద్యోగాల్లో తెలంగాణ యువతకు 75 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి మాట తప్పిందని కేంద్రమంత్రి విమర్శించారు. విద్యా రంగంలో ఇన్ని సమస్యలున్నాయి.

## ఐనవోలు బ్రహ్మోత్సవాలకు సిఎంకు ఆహ్వానం

హైదరాబాద్:ఐనవోలు మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం పలికారు. సిఎంను సోమవారం కలిసిన మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు ఆహ్వానపత్రం అందచేశారు. ఈసందర్భంగా ఐనవోలు పూజారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆశీర్వచనం అందించారు.

## గ్యాస్ లీక్ ఘటనపై చంద్రబాబు ఆరా

తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశం



అమరావతి: అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గం మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ డ్రిల్ సైట్ నుంచి గ్యాస్ లీకేజీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆరా తీశారు. ఈ విషయంపై మంత్రులు అచ్చెన్నాయుడు, వాసంశెట్టి సుభాష్, అధికారులతో ముఖ్యమంత్రి మాట్లాడారు. తాము ఇప్పటికే లీకేజీ ఘటనపై స్థానిక అధికారులతో మాట్లాడామని.. సహాయ చర్యలను ముమ్మరం చేయాలని సూచించినట్లు సీఎంకు మంత్రులు వివరించారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలని... సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. మంటలను వెంటనే అదుపులోకి తెచ్చేలా చూడాలన్నారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీ ప్రతినిధులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలని మంత్రులకు, అధికారులకు సీఎం సూచించారు. పరిస్థితిపై తనకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. కాగా.. అంబేద్కర్ కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇరుసుమండలో ఓఎన్జీసీ గ్యాస్ లీకేజ్ అవడంతో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ డా.ఆర్.మహేశ్ కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. పరిస్థితిపై అధికారులతో కలిసి సమీక్ష జరిపారు. భద్రతా చర్యలపై అధికారులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. అలాగే సహాయక చర్యలు వేగవంతం చేయాలని అధికారులను కలెక్టర్ మహేశ్ కుమార్ ఆదేశించారు.

## బంగ్లాలో ఆగని హిందువుల హత్య

మరో యువకుడిని కాల్చి చంపిన దుండగులు

ఢాకా: బంగ్లాదేశ్‌లో మైనారిటీ హిందువులపై హత్యాకాండలు ఆగడం లేదు. సోమవారం సాయంత్రం 5ప్రాంతంలో అందరూ చూస్తుండగానే మరో హిందూ యువకుడిపై దుండగులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో అతను అక్కడికక్కడే మృతిచెందగా, దుండగులు పరారయ్యారు. బంగ్లాదేశ్‌లోని జస్సోర్ జిల్లా కేశబ్పూర్ ఉపజిల్లా వార్డు నెంబర్-17లోని కొపలియా బజార్‌లో ఈ దారుణం చోటు చేసుకుంది. దీంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. మృతుని కేశబ్రూర్ ఉపజిల్లాలోని అరువా గ్రామానికి చెందిన రాణాప్రతాప్ (45)గా గుర్తించారు. ప్రత్యక్ష సాక్షులు, పోలీసు వర్గాల సమాచారం ప్రకారం, మార్కెట్‌కు వచ్చిన రాణాప్రతాప్‌పై గుర్తుతెలియని దుండగులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సమాచారం తెలిసిన మణిరాంపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని పరిస్థితిని అదుపులోనికి తెచ్చారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్ట్‌మార్టం కోసం పంపామని, నిందితుల కోసం గాలిస్తున్నామని ఆఫీసర్ ఇన్‌చార్జి రజివుల్లా ఖాన్ తెలిపారు. కొద్దికాలంగా దేశవ్యాప్తంగా పలు చోట్ల నిరసనలు, ఉద్రిక్రతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ తరహా హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడం గత మూడు వారాల్లో ఇది ఐదవది.

## పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తున్నాం

హైదరాబాద్: పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ ఈ ప్రాజెక్టులకు సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. పోలవరం- నల్లమల్ల ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి తామే లేఖ రాశామని ప్రస్తావించారు. తమ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా సమర్థించిందని గుర్తుచేశారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. పోలవరం- నల్లమల్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించామని పేర్కొన్నారు. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసిందని తెలిపారు. రిట్ పిటిషన్‌లో కాదని.. సూట్ పిటిషన్‌లో రావాలని తమకు సుప్రీంకోర్టు సూచించిందని అన్నారు. ఈ కేసులో స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును వచ్చే సోమవారం కోరుతామని తెలిపారు. వచ్చే విచారణకు తాను కూడా ప్రత్యక్ష్యంగా హాజరవుతానని స్పష్టం చేశారు. ఒకటి, రెండు రోజుల్లో మరోసారి న్యాయవాదులతో సమావేశం అవుతామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేశారని స్పష్టం చేశారు. గతంలో ఈ పథకం ఆగిపోయి ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు చెప్పలేదని ప్రశ్నల వర్షం కురిపించారు.

# వ్యక్తిగా వెళుతున్నా..శక్తిగా తిరిగి వస్తా

హైదరాబాద్: బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్‌పై కక్షతో బిజెపి నన్ను జైలులో పెట్టించిందని ఆరోపించారు. శాసనమండలిలో ఇదే తన చివరి ప్రసంగం అంటూ మాట్లాడిన ఎమ్మెల్సీ కవిత.. సంచలన కామెంట్స్ చేశారు. ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నానని.. బలమైన శక్తిగా మళ్లీ చట్ట సభల్లోకి వస్తానంటూ కవిత శపథం చేశారు. తన రాజీనామాను ఆమోదించాలంటూ మండలి ఛైర్మన్‌కు కవిత విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 3న ఛైర్మన్ ఫార్మాట్‌లో రాజీనామా చేశానని తెలిపారు. సోమవారం నాడు తెలంగాణ శాసనమండలి సమావేశాలకు కవిత హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆమె.. ఇదే తన చివరి ప్రసంగం అంటూ కన్నీరు పెట్టుకున్నారు. ఇదే సమయంలో తన రాజకీయ భవిష్యత్‌పై, తాను ఎదుర్కొన్న పరిస్థితులపై, బీఆర్ఎస్ పార్టీపై హాట్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్ పార్టీపై ఊహించని రీతిలో విరుచుకు పడ్డారు కవిత. తన కింద నాయకులు చేస్తోన్న దురాగతాలను కేసీఆర్ గమనించడం లేదన్నారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చటాన్ని తాను అంగీకరించ లేదన్నారు. తెలంగాణలో ఏం సాధించిందని.. బీఆర్ఎస్ జాతీయ రాజకీయాలకు వెళ్లిందంటూ తీవ్ర వ్యాఖ్యలతో విరుచుకుపడ్డారు. బీజేపీ తనను జైలుకు పంపితే.. బీఆర్ఎస్ నాయకులు తనకు అండగా నిలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒంటరిగా మూడేళ్లు ఈడీతో తాను పోరాటం చేశానన్నారు. పార్టీ అధినేత కేసీఆర్‌ను విమర్శిస్తే పెద్ద నాయకులు ఎందుకు మాట్లాడటం లేదంటూ కవిత సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్‌ను కాపాడుకోలేని పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత? అని అన్నారు. హరీష్ రావు అవినీతి పరుడంటూ కవిత ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీ రాజ్యాంగం పెద్ద జోక్ అని సెటైర్లు వేశారు. పార్టీ నడిపే పద్ధతి ఇది కాదని.. నైతికత లేని పార్టీ బీఆర్ఎస్ అంటూ శాసనమండలి సాక్షిగా దుమ్మెత్తిపోశారు. కనీసం సంజాయిషీ కూడా అడగకుండా తనను సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.. 'నా ఇద్దరి కొడుకుల మీద ఒట్టు వేసి చెప్తోన్న.. బీఆర్ఎస్‌తో నాది ఆస్తుల పంచాయితీ కాదు.. ఆత్మగౌరవ పంచాయితీ' అని కవిత స్పష్టం చేశారు. 'ప్రశ్నిస్తే.. బీఆర్ఎస్ పార్టీలోని కొందరు నాపై కక్ష కట్టారు. బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం లేదు. పదవుల కోసం బీఆర్ఎస్ పార్టీలోకి పోలేదు. పార్టీలో.. ప్రభుత్వంలో అవినీతిని ప్రశ్నించాను. సిద్దిపేట, సిరిసిల్లలో కట్టిన కలెక్టరేట్లు ఒక్క వర్షానికే మునిగిపోయాయి. ఉద్యమకారులకు ఆర్థికసాయం చేద్దామంటే నా మాట వినలేదు. ఇసుక దందాల కోసమే నేరెళ్ళ దురాగతం జరిగింది. తెలంగాణ వచ్చాక కూడా బోధన్ షుగర్ ఫ్యాక్టరీ తెరవకపోవటం అవమానకరం. సొంత సంస్థ జాగృతి ద్వారా తెలంగాణ ఉద్యమంలో పనిచేసి గుర్తింపు సంపాదించుకున్నాను. బీఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావాల్సిన పరిస్థితి ఉంది. ఉద్యమకారులు మాటలు కేసీఆర్‌కు చేరనివ్వటం లేదు. నిజామాబాద్ ఎంపీ టికెట్ కోసం బీఆర్ఎస్‌ను అడుక్కోలేదు.
ఉద్యమంలో పార్టీలకు అతీతంగా కష్టపడ్డాను. తెలంగాణ జాగృతి సంస్థతో రాజకీయాల్లోకి వచ్చాను. బతుకమ్మ పండుగను ముందుకు తీసుకెళ్ళాను.నీళ్ళ విషంలో గత పాలకులు చేస్తోన్న తప్పునే.. ప్రస్తుత పాలకులు చేస్తున్నారు.' అంటూ సంచలన కామెంట్స్ చేశారు కవిత. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ నిర్వహించామని.. ఆ తర్వాత నుంచి తనపై ఆంక్షలు మొదలయ్యాయని ఎమ్మెల్సీ కవితఅన్నారు. వ్యక్తి స్వేచ్ఛను ఎలా హరిస్తారనే బాధ, ఆవేదనతో ఈ మాటలు చెబుతున్నట్లు తెలిపారు. శాసన మండలిలో ఆమె మాట్లాడుతూ భావోద్వేగానికి గురై కంటతడి పెట్టుకున్నారు. పార్టీ, ప్రభుత్వంలో జరిగిన అవినీతిని ప్రశ్నించా. అమరువీరుల స్తూపం మొదలు కలెక్టరేట్ల వరకు అన్ని నిర్మాణాల్లోనూ అవినీతి జరిగింది. ఒక్క వర్షానికే సిద్దిపేటలో కలెక్టరేట్ కొట్టుకుపోయింది. తెలంగాణ ఉద్యమకారులకు పింఛను ఇవ్వాలని పార్టీలో కోరాను. అమరవీరులను బీఆర్ఎస్ ఎప్పుడూ గుర్తించలేదు. నీళ్లు, నిధులు, నియామకాలనూ పట్టించుకోలేదు. బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలని ఎన్నోసార్లు అడిగాను. ఆ పరిశ్రమ తెరిపించలేకపోవడం నాకు అవమానకరం. కేసీఆర్‌ను అడిగే ధైర్యం నాకే ఉందని ఎన్నో విషయాలు అడిగా. కాళేశ్వరం విషయంలో ఆయనపై వచ్చిన ఆరోపణలపై పార్టీలో ఉన్న ఒక్క పెద్ద నాయకుడు కూడా మాట్లాడలేదు. అందుకే ప్రెస్‌మీట్ పెట్టి బలంగా మాట్లాడాను. అవినీతిపరుల పేరు చెప్పాను'అని కవిత అన్నారు. ఈ క్రమంలో కవిత కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో కొత్త రాజకీయ వేదిక రాబోతోందని చెప్పారు. రాజకీయ పార్టీగా తెలంగాణ జాగృతి మారుతుందని ఆమె ప్రకటించారు. 'ఉద్యమ ద్రోహులకు బీఆర్ఎస్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారింది. రాష్ట్రంలో ఓ కొత్త రాజకీయ వేదిక రాబోతోంది. విద్యార్థులు, నిరుద్యోగులు, అన్నివర్గాల కోసం పనిచేస్తా. అవమానభారంతో పుట్టింటి నుంచి అన్ని బంధనాలు తెంచుకుని మీకోసం వస్తున్నా.. ఆశీర్వదించండి. తెలంగాణ జాగృతి.. రాజకీయ పార్టీగా మారుతుంది. వచ్చే ఎన్నికల్లో పోటీ చేస్తాం. కచ్చితంగా గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతా. వ్యక్తిగా సభ నుంచి వెళ్తున్నా.. రాజకీయ శక్తిగా తిరిగివస్తా' అని కవిత వ్యాఖ్యానించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం



# స్థానిక ఎన్నికల తర్వాత బద్వేలు తెలుగుదేశం ఇంచార్జ్ ఎవరు అనేది స్పష్టం

## ఉమ్మడి కడప జిల్లాలో హాట్ టాపిక్ గా మారిన బద్వేలు తెలుగుదేశం ఇంచార్జ్

## ఇంచార్జ్ ఎవర్నేది శేషప్రశ్న?

## ఐ వి ఆర్ సి సర్వేలో సూర్యనారాయణ రెడ్డికి 80 శాతం మెజార్టీ



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు టిడిపి ఇన్చార్జ్ నియామక వ్యవహారం హాట్ టాపిక్ గా మారింది ఇన్చార్జిగా ఎవరిని నియమిస్తారు అనే దానిపై కడప జిల్లాలో చర్చ జరుగుతుంది స్థానిక ఎన్నికల తరువాత బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిను నియమిస్తారని పార్టీ వర్గాల సమాచారం ఇప్పటికే డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తుంది ఉమ్మడి కడప జిల్లాకు చెందిన కొందరు టిడిపి ముఖ్య నాయకులు సూర్యనారాయణ రెడ్డికి మద్దతుగా నిలిచారు అంతేకాకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సూర్యనారాయణ రెడ్డి ఇంచార్జ్ పగ్గాలు ఇచ్చే యోచనలో ఉన్నట్లు సమాచారం బద్వేలు అసెంబ్లీ రిజర్వు అయిన తరువాత జరిగిన ఐదు అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి విజయం సాధించలేదు

ఇలాంటి పరిస్థితుల్లో బద్వేలు అసెంబ్లీలో పార్టీ బలోపేతం పార్టీ గెలుపు కోసం ఇంచార్జి మార్పు తప్పదని తెలుగుదేశం పార్టీ అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం కాగా నారా లోకేష్ బద్వేలు నియోజకవర్గంలో పాదయాత్ర చేసినప్పుడు 2024 అసెంబ్లీ ఎన్నికల్లో బద్వేలు అసెంబ్లీలో టిడిపి విజయం సాధించాలని బహిరంగ సభలో మరి మరి చెప్పారు కానీ విజయం సాధించలేదు జరిగిన ఐదు అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి ఒక్కసారి కూడా విజయం సాధించలేదు తెలుగుదేశం పార్టీ ఓడిపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి కాగా మరో వైపు ప్రస్తుత బద్వేలు టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి పగ్గాలు చెజారి పోకుండా తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామన్నారాయణ రెడ్డి తన మామ కావడం ఆయనకు కలిసి వచ్చే అవకాశంగా చెప్పవచ్చు కాగా బద్వేలు నియోజకవర్గంలో గత 25 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించలేదు ఇప్పుడు బద్వేలు నియోజకవర్గం వైసీపీకి కంచుకోటగా మారింది ఇటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బద్వేలు అసెంబ్లీపై ప్రత్యేక దృష్టిపెట్టారు ఇంచార్జ్ మార్పు తప్పదని తెలుగుదేశం పార్టీ వర్గాలు చెబుతున్నాయి అయితే దివంగత మంత్రి బిజీ వేముల వీరారెడ్డి కుటుంబం నుంచి ఇంచార్జ్ పగ్గాలు లాకున్నట్లు కాకుండా నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు నేతల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని నిర్ణయించింది అందులో భాగంగా బద్వేలు నియోజకవర్గానికి చెందిన కడప డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డిని తెరపైకి తీసుకువచ్చారు సూర్యనారాయణ రెడ్డికి మద్దతుగా ఉమ్మడి కడప జిల్లాలోని పలువురు కూటమి ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి వద్ద చెప్పినట్లు విశ్వసనీయ సమాచారం అదేవిధంగా ప్రస్తుత నియోజకవర్గ సమన్వయకర్తగా కొనసాగుతున్న దివంగత మంత్రి వీరారెడ్డి మనవడు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు రితేష్ రెడ్డిని ఎంపిక చేసి అభిప్రాయ సేకరణ చేస్తుంది గత పది రోజులుగా సర్వే జరుగుతుంది సర్వే నివేదిక ఇప్పటికే ముఖ్యమంత్రి వద్దకు చేరినట్లు తెలిసింది దీంతో ఒక్కసారిగా బద్వేల్ నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో చర్చ మొదలైంది సమన్వయకర్తగా ఉన్న రితేష్ రెడ్డికి ప్రమోషన్ ఇస్తారా ? లేక సూర్యనారాయణ రెడ్డి కి ఇన్చార్జిగా నియమిస్తారా? అనే విషయం స్పష్టం కావడం లేదు కాగా సూర్యనారాయణ రెడ్డి అంది వస్తున్న ఇంచార్జి పదవిని వదులుకునేందుకు సిద్ధంగా లేరు అధిష్టానం ఆదేశిస్తే ఇంచార్జ్ తీసుకుంటామని ఇప్పటికే సూర్యనారాయణ రెడ్డి చెప్పడం జరిగింది ఇప్పటికే ఆయనకు మద్దతుగా చిత్తూరు జిల్లా టిడిపి ముఖ్య నాయకులు రంగంలోకి దిగారు ఒక మహిళ మంత్రి సూర్యనారాయణరెడ్డికి మద్దతు ప్రకటించినట్లు సమాచారం అంతేకాక కాంట్రాక్టర్ల లాభి కూడా సమర్థవంతంగా ఉపయోగించుకున్నట్లు సమాచారం

అధిష్టానం ఆదేశిస్తే బద్వేలు తెలుగుదేశం ఇంచార్జ్ పగ్గాలు చేపడుతా

అధిష్టానం ఆదేశిస్తే బద్వేలు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పగ్గాలు చేపడుతాను అని డీసీసీబీ చైర్మన్ మంజూరు సూర్యనారాయణ రెడ్డి స్పష్టంచేశారు కాగా సూర్యనారాయణ రెడ్డికి ఇంచార్జ్ పగ్గాలు ఇస్తే తెలుగుదేశం పార్టీలో చేరేందుకు బద్వేలు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివరామకృష్ణ రావు వర్గం వైసీపీలోని కొన్ని వర్గాలు గా సిద్ధంగా ఉన్నట్లు సమాచారం అలాగే తెలుగుదేశం పార్టీలోని అసమ్మతి వర్గం కూడా సూర్యనారాయణ రెడ్డి వర్గములో చెరెందుకు ఇప్పటినుంచి రంగం సిద్ధం చేసుకుంటున్నారు కాగా కడప జిల్లాలోని కొందరు కూటమి ఎమ్మెల్యేలు బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిగా సూర్యనారాయణ రెడ్డికి ఇవ్వాలని మద్దతు ఇచ్చినట్లు సమాచారం ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి వద్ద చెప్పినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

# ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మార్కెట్ యార్డ్ ఆవరణంలో ఆదివారం లూయి బ్రెయిలీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన రాష్ట్ర అధ్యక్షులు ఇండ్ల ఓబులేసు మాట్లాడుతూ అందులకు అక్షర అజ్ఞానాన్ని కనుగొని లూయిస్ బ్రెయిలీ గారు స్ఫూర్తితో ఎంతోమంది అంధులు వారు అభివృద్ధి చెందడమే కాకుండా దేశానికి ఒక మంచి వ్యక్తులుగా గొప్ప శాస్త్ర వేత్తలుగా చరిత్ర సృష్టిస్తున్నారు అన్నారు. కళ్ళు లేని వారు ఎందులకు తీసిపోని విధంగా దేశం గర్వించదగ్గ స్థాయిలో ఉన్నారన్నారు. ప్రభుత్వం మరిన్ని సంక్షమ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు... ఈ ముఖ్యఅతిథిగా వచ్చిన వల్లంకొండు సూర్య యూత్ స్టైల్ అధినేత అంధులకు నిత్యవసర వస్తువులు మూడు టిక్కిల బియ్యం,బట్టలు ఉచితంగా చారు.ఇలాంటి సేవా కార్యక్రమాలు మా తరం నుండి వచ్చిన సాంప్రదాయంగా వస్తుందని చెప్పారు. దివ్యాంగులకు సేవ చేయటం దేవునికి సేవ చేసినట్టుగానేభావిస్తున్నట్టుగా తెలియజేశారు. తెలియజేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో మణికల సుధాకర్ గారు హాజరై దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని చేశారు. దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే అట్లూరు మండల గ్రామీణ ప్రాంతం అని కి సంబంధించిన ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు కుటుంబ సభ్యుల అంధులకు వారి యొక్క కుటుంబాలు స్థితిగతులను గమనించి అందుల తల్లి క్యాన్సర్ తో బాధపడుతున్న తరుణంలో మానవత్వంతో 2000 /- రూపాయలు ఉచితంగా విరాళంగా ఇచ్చారు. ఈ యొక్క సందర్భాల్లో మల్లికార్జున్ రెడ్డి కేకును ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శివరాజు ఎన్నారై టీ బిస్కెట్ స్పాన్సర్ చేశారు, టేబుల్ సప్లయర్ సేమియానాలు హుస్సేన్ గారు ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ కార్యదర్శి రఫీ, టౌన్ అధ్యక్షులు గొడుగునూరు బాలరాజు, జె వెంకటసుబ్బయ్య రాయల్, హరి రాయల్ వీఆర్‌పిల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మహమ్మద్ హుస్సేన్, గురయ్యా, శ్రీరాములు, ఖాదర్బాషా, ప్రసన్నకుమార్, గద్దం దేవా ఓవయ్య, కేశవులు, సురేష్ మరియు సురేంద్ర తదితరులు పాల్గొన్నారు

# పొగ మంచులో ప్రయాణం, జాగ్రత్తలు తప్పనిసరి:

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**

ప్రయాణాలు ఎంత ముఖ్యమో వాహనదారులు నిబంధనలు పాటించడం కూడా అంతే ముఖ్యం వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి.

ప్రజల భద్రతే పోలీస్ లక్ష్యం

రహదారుల వెంట పోలీస్ నిరంతర పెట్రోలింగ్.

నిభందనలు పాటించడం, ముందు జాగ్రత్తలు తీసుకోవడం తో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు.

సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్..

చలికాలం సందర్భంగా సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా చలి తీవ్రత పెరిగిందని పొగమంచు పడే వేళల్లో రాత్రిళ్ళు, తెల్లవారు జామున వాహనాలు నడిపేవారు అప్రమత్తంగా ఉండాలని, పొగమంచు ప్రభావం వల్ల రహదారులపై ముందు ఉన్న వాహనాలు కనిపించకపోవడం వలన ప్రమాదలు జరిగే అవకాశం ఉందన్నారు. చలిలో ప్రయాణం కొన్ని సందర్భాల్లో ప్రమాదాలకు గురి కావచ్చు కావున వాహనదారులు రోడ్లపై ముందస్తు జాగ్రత్తలు పాటించాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా రహదారుల వెంట నిరంతర పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నం, వాహనదారులు లైటింగ్ కండిషన్ చూసుకోవాలి, తక్కువ వేగంతో డ్రైవ్ చేయాలి, మ్యూజిక్ పెట్టుకోవద్దు, ఓవర్ టేక్ చేయెద్దు, కచ్చితమైన మార్గంలో ఒకే లైన్ లో వాహనం నడపాలి, పదే పదే లైన్ క్రాస్ చేయొద్దు, ఇండికేటర్ ను వెయ్యాలి, వాహనాల మధ్యలో దూరం పాటించాలి, హారన్స్, వాహన శబ్దాలను గుర్తించాలి, ఇతర వాహన డ్రైవర్ లను ఇబ్బంది పెట్టకుండా వెళ్ళాలి, రోడ్లపై పరిస్థితులు గమనించాలి అని కోరారు. సురక్షతంగా ప్రయాణించి గమ్యం చేరుకావాలని విజ్ఞప్తి చేశారు.



ద్విచక్ర వాహనదారులు: తీసుకోవాల్సిన జాగ్రత్తలు.హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.హై-బీమ్ వాడకండి, లో-బీమ్ లైట్లు మాత్రమే ఉపయోగించాలి.వేగం తగ్గించి ముందున్న వాహనానికి సురక్షత దూరం పాటించాలి.

రిఫ్లెక్టివ్ జాకెట్లు, స్టిక్కర్లు వాడుకోవాలి.

సడన్ బ్రేకులు వేయకుండా జాగ్రత్త పడాలి రోడ్డు తడిగా ఉంటే స్కిడ్ అయ్యే ప్రమాదం ఉంది.

టర్నింగ్ అయ్యే ముందు ఇండికేటర్ ఇవ్వాలి.

రాత్రి తెల్లవారుజామున ప్రయాణాలు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలి, ఈ సమయాల్లో పొగమంచు తీవ్రత ఎక్కువ.గ్లౌవ్స్ తప్పనిసరిగా ధరించాలి చేతులు చల్లబడితే వాహన నియంత్రణ తగ్గుతుంది.

కార్లు, పెద్ద వాహనాల డ్రైవర్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:

ఫాగ్ ల్యాంప్స్ లేదా లో-బీమ్ లైట్లు మాత్రమే వాడాలి.

వేగం తగ్గించి నెమ్మదిగా, జాగ్రత్తగా నడపాలి.

ముందున్న వాహనానికి సాధారణ దూరం కంటే 3-4 రెట్లు ఎక్కువ దూరం ఉంచాలి.

4 డిఫాగర్ ఉపయోగించాలి విండోలను కొద్దిగా ఓపెన్ చేసి ఫాగింగ్ నివారించాలి.

హాజర్డ్ లైట్లు విజిబిలిటీ తక్కువగా ఉన్నప్పుడు వాడాలి.

పొగమంచు లేదా కర్వ్ ప్రాంతాల్లో ఓవర్‌టేక్ చేయవద్దు.

లైన్ మార్కింగ్‌లు, రోడ్ రిఫ్లెక్టర్లను గమనిస్తూ నడపాలి.

వైపర్స్, లైట్లు, బ్రేకులు సరిగా పనిచేస్తున్నాయో లేదో ముందుగానే తనిఖీ చేసుకోవాలి.

సడన్ బ్రేకులు లేదా మలుపులు వద్ద వేగాన్ని నివారించాలి.ఎక్కడికైనా వెళ్లేటప్పుడు ముందుగానే ప్రయాణం ప్రారంభించండి, తొందరపడొద్దు. హెడ్లైట్లు శుభ్రంగా ఉంచండి. రోడ్డు సూచనలు, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించండి. విజిబిలిటీ చాలా తక్కువగా ఉంటే, సురక్షత ప్రదేశంలో ఆగి వేచి ఉండండి ట్రాఫిక్ ఏసిపి ఎస్ సుమన్ కుమార్ అన్నారు.

# ఆళ్లగడ్డ మండలం కృష్ణాపురం గ్రామంలో మీవీజు స్కీం కింద ఇండస్ట్రియల్ పార్క్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ మండలం కృష్ణాపురం గ్రామంలో ప్రభుత్వం వారు ఇండస్ట్రీస్ కోసం 200 వందలు ఎకరాలు ఇవ్వడం జరిగిందని అందులో భాగంగా 46 ఎకరాలలో టెండర్లకు పిలువగా 36 ఎకరాల గాను 20 కోట్లకు టెండర్లకు రావడం జరిగిందని అందులో భాగంగా 10 కోట్ల రూపాయలతో రోడ్లకు ఈరోజు భూమి పూజ చేసి స్టార్ట్ చేయడం జరిగిందని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..గత ప్రభుత్వంలో భూములు కనిపిస్తే చాలు వైసీపీ నాయకులు వారింట్లో పని చేసే వారిపై రాపించుకోవడం చేసేవారని ఎప్పుడూ కూడా ప్రజలకు ఉపయోగపడేలాగా ఏమీ చేయలేదని తెలిపారు, మొత్తం మన ఆళ్లగడ్డకు ఇండస్ట్రీస్ వస్తున్నాయంటే ఎలక్షన్ల సమయంలో లోకేష్ అన్న ఇచ్చిన హామీలేనని, అందులో భాగంగా ఉయ్యాలవాడ మండలం గోవింద పల్లెలో సోలార్ ప్లాంట్ ఒకటి, ఇక్కడ కృష్ణాపురం గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ ఒకటి ఇలా ఎన్నో ఇండస్ట్రీలు వస్తున్నాయంటే లోకేష్ అన్న ముఖ్య కారకుడని ఆయనకు ఆళ్లగడ్డ ప్రజల తరఫునుండి ధన్యవాదాలు తెలియజేశారు...ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు శిల్పకళాకారులకు ఇక్కడ కట్టుకోవడానికి ఇవ్వడం జరిగిందని, ఇదే కాకుండా ఎవరైనా ఇండస్ట్రీస్ పెట్టాలనుకుంటే ఇక్కడ 200 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉందని, ఇక్కడ పెట్టడం వల్ల ఆళ్లగడ్డ తాలూకా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించిన వారవుతారని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...గత రెండు రోజుల క్రిందట సాక్ష పేపర్లో తిప్పారెడ్డి పల్లెలో భూమి పూజ చేసిన వాటికే మళ్లీ చేశారని రాయడం జరిగింది, అలాగే హాస్పిటల్ కూడా మేము చేస్తే మీరు ఓపెనింగ్ చేశారని రాశారు దానికి సంబంధించి నేను ఒకటే చెబుతున్నా, నేను మంత్రిగా ఉన్నప్పుడు తిప్పారెడ్డి పల్లెకు సబ్ స్టేషన్ మంజూరు అవడం జరిగిందని మీరు భూమి పూజ చేశారే గాని సబ్ స్టేషన్ కట్టలేకపోయారని, హాస్పిటల్ కూడా మేము మంజూరు చేస్తే మీ శిలాఫలకాలు పెట్టుకొని ఏదో కట్టించామన్నారు ఏమి కట్టించలేదు ఎందుకంటే మీ చేతులు మంచివి కాదు కనుక మీరు ఏ అభివృద్ధి చేయలేకపోతున్నారని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..చంద్రబాబు నాయుడు గారి గురించి మాట్లాడితే మాట్లాడుతుంటే చూస్తూ ఊరుకునే వాళ్ళు ఎవరూ లేరు, ఆళ్లగడ్డ ప్రజల కోసం చంద్రబాబు నాయుడు గారు ఎంతో చేస్తున్నారని ఆయన్ని మాట్లాడితే ప్రజలే మీకు బుద్ధి చెబుతారని తెలిపారు...

# ఉపాధి హామీ కూలీలకు 125 రోజుల పనిదినాలు

## పథకం అమల్లో జవాబుదారీతనం, పారదర్శకత

## ఎంపీడీవో విష్ణు చిరంజీవి, ఏ పి ఓ కోటిరెడ్డి వెల్లడి



**మాచవరం, ఉదయం న్యూస్, జనవరి 05 :**

'వికసిత్ భారత్- గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ (గ్రామీణ్)' ('వీబీ- జీ రామ్ జీ') తో ఉపాధికి మరింత గ్యారంటీ లభిస్తుందని మాచవరం ఎంపీడీఓ విష్ణు చిరంజీవి పేర్కొన్నారు. సోమవారం మాచవరం గ్రామ సచివాలయం లో ఎపిఓ గారు మాట్లాడుతూ 'వీబీ- జీ రామ్ జీ' పథకంపై గ్రామసభను నిర్వహించారు. పాంప్లేట్స్, పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్-2047 మిషన్ లక్ష్యలకు అనుగుణంగా, ఆధునిక గ్రామీణ అవసరాలకు తగినట్లుగా పాత పథకంలో మార్పులు చేసి ఈ పథకం అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయటానికి సిద్ధంగా ఉన్న కూలీలకు ఈ చట్టం సంవత్సరంలో 125 రోజులు ఉపాధికి హామీ ఇస్తుందన్నారు. దీని ద్వారా వారి ఆదాయాన్ని 25 శాతం పెంచుతుందన్నారు. ఉపాధికి హామీ ఇవ్వటం ద్వారా కరువు కారణంగా ఏర్పడే ప్రజల వలసలను నివారిస్తుందన్నారు. మౌలిక వసతుల కల్పనకు ప్రధానంగా ప్రజలకు నీటి భద్రత, గ్రామీణ ప్రధాన మౌలిక వసతులు, జీవనోపాధి మౌలిక వసతులు, వాతావరణ పరిస్థితులను స్థిరీకరించే (వాతావరణ మార్పుల వల్ల కలిగే దుష్ప్రభావాలను నిరోధించటం) పనులు అనే నాలుగు అంశాలపై ఈ పథకం దృష్టి పెట్టిందన్నారు.ఈ పథకం చెరువులు, కుంటల వంటి నీటి వనరుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. నీటి వనరుల పునరుద్ధరణ ద్వారా వ్యవసాయానికి నీటి వసతితోపాటు భూగర్భ జల మట్టం పెంచేందుకు వీలు కలుగుతుందన్నారు. పక్కా రోడ్లు, గ్రామాల అనుసంధానం, అత్యవసరమైన సేవల కల్పన ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఊతమిస్తుందన్నారు. డిజిటల్ హాజరు, కూలీలకు నేరుగా వేతనాల చెల్లింపు, డాటా ఆధారిత ప్రణాళికల ద్వారా జవాబుదారీతనాన్ని పెంచుతుందన్నారు. పంటలు వేసే, కోసే కాలాల్లో రైతులకు కూలీల కొరత రాకుండా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు 60 రోజుల పాటు పనులును నిలిపివేసే అవకాశం ఈ పథకం కల్పిస్తుందన్నారు.అవినీతి నిరోధానికి, మోసాలను గుర్తించేందుకు కృత్రిమ మేధ ఆధారిత వ్యవస్థతో పథకంపై పర్యవేక్షణకు కేంద్ర, రాష్ట్రాల సంయుక్త స్టీరింగ్ కమిటీ ఉంటుందన్నారు. ఈ పథకంపై గ్రామ పంచాయతీ పర్యవేక్షణ అధికారాలను విస్తృతం చేయటంతో పాటు జీపీఎస్, మొబైల్ ఆధారిత పర్యవేక్షణ ఉంటుందన్నారు. తద్వారా పథకం అమలులో పారదర్శకత ఉంటుందన్నారు. ఈ పథకాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఏపీవో, పంచాయతీ కార్యదర్శి, ఎన్డీఏ కూటమి నేతలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమిచ్చి క్షత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మ కిరణ్, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు తో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 299 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 68, హౌసింగ్ శాఖకు సంబంధించి 43 దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అహోబిలం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గ శ్రీనివాసరెడ్డి.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**

రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలోని అహోబిలం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా శ్రీనివాసరెడ్డి నేడు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న ముర్తు జావలి పదోన్నతిపైరుద్రవరం రేంజ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించారు. ఆయన స్థానంలో ఆలమూరు సెక్షన్ ఆఫీసర్ మత్తర్ భాష ఇన్చార్జి డిప్యూటీ డేంజర్ గా ఉంటున్నారు. ఫారెస్ట్ ఉన్నతాధికారులు నూతల సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసరెడ్డికి పదోన్నతి కల్పించి అహోబిలం డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో శ్రీనివాసరెడ్డి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించారు.

# కేసి. కెనాల్ చివరి అయ కట్టు సాగు భూములకు మర్చి చివరివరకు నీళ్లు అందించండి --బొబ్బురి వెంకట స్వామి


**ఉదయం న్యూస్ దొర్నిపాడు**



దొర్నిపాడు -. దొర్నిపాడు మండల చివరి ఆయకట్టు.రైతులు భూముల వరకు కేసీ సాగునీరు మర్చి చివరి వరకు అందించాలని. కేసీ డిస్టుబ్యూటరి అధ్యక్షుడు బొబ్బురి వెంకటస్వామి ప్రభుత్వాన్ని కోరారు. ఖ రీఫ్ లో అకాల వర్షా ల మూలంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రతిగా రబి లో రైతులు వరి. ఇంకా అరుతడి పంటలు విస్తరంగా సాగుచేసారని. అన్నారు .నంద్యాల జిల్లా. కలెక్టర్. అధ్యక్షతన జరిగిన గత సమావేశంలో యమ్ యల్ ఎ. భూమా అఖిల ప్రియ నాయకత్వం లో రబి కి కేసీ చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని. ప్రభుత్వం దృష్టికి తిసుకొని పోయమన్నారు.. నంద్యాల డివిజన్. వేల ఎకరాల్లో. రబి లో వరి సాగుచేశామన్నారు. ఈ డివిజన్ కేసీ చివరి ఆయకట్టు కావడం తో రైతులు ప్రతి సారిపొలాల కు సరి అయినా సమయం లో నీళ్లు అందక సాగునిటీ కష్టాలు అనుభవిస్తున్నారని అన్నారు. సాగు నీటి కోసం . యమ్ యల్ ఎ. భూమా అఖిల ప్రియ అధికారం లో ఉన్నా లేకున్నా రైతులు సాగునిటీ కష్టాలు తీర్చడం కోసం పోరాడారు అన్నారు.. ప్రభుత్వ అదకారులు ఒక ప్రణాళికతో. కేసీ కెనాల్ చివరి ఆయకట్టు.నీళ్లు అందించి దొర్నిపాడు మండల రైతుల కష్టాలు తీర్చాలన్నారు ఈ సమావేశం లో రైతులు పాల్గొన్నారు

# టిడిపి సీనియర్ నాయకుడు సుంకిరెడ్డి మృతి

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల శభాష్ పురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఆర్మీ సైనికులు వులవాబీటీ సుంకి రెడ్డి (95) సోమవారం రోజున మరణించారు. ఆయన మరణం పట్ల పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు, ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ చైర్మన్ నాగేంద్ర సంతాపం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ పుట్టినప్పటినుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీ కొరకు ఆయన సేవలు అందించారని,ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి మరియు మండలానికి తీరని లోటు అని పలువురు టిడిపి నాయకులు తెలియజేశారు.గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదినారాయణ,మోహన్, శ్రీరాములు,తదితరులు ఆయన మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు.

# విద్యుత్ దీపాలు ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ జగనేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర (రథోత్సవం) సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి గారు పట్టణంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి, ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా నూతన వీధి దీపాల ఏర్పాటు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నూతన లైటింగ్ వ్యవస్థను ప్రారంభించిన ప్రాంతాలు:శ్రీనివాస్ సర్కిల్ ఉ ఎస్బిఐఉ ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డుబి సోమేశ్వర సర్కిల్బిమాచాని సోమప్ప సర్కిల్బిఅంబేద్కర్ ఉ గాంధీ సర్కిల్ కర్నూలు బైపాస్ రోడ్డు ఉ నూతన సర్కిల్బిశివ సర్కిల్బిబస్ స్టాండ్ పరిసరాలుబిఅన్నమయ్య సర్కిల్వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు తరలివచ్చే జాతర సందర్భంగా భద్రత, వెలుతురు, రాకపోకలు సజావుగా ఉండేలా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. జాతరను శాంతియుతంగా, ఘనంగా నిర్వహించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్, సర్కిల్ ఇన్స్పెక్టర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ నీలకంటేశ్వర స్వామి మహా రథోత్సవం సందర్భంగా స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీమతి బుట్టా రేణుక దంపతులు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ నీలకంటేశ్వర స్వామి వారి మహా రథోత్సవం పవిత్ర మహెూత్సవ సందర్భంలో, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ శ్రీమతి బుట్టా రేణుక గారు మరియు ఆమె భర్త, పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారు స్వామివారి ఆలయాన్ని దర్శించి, వేదోక్త మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ దివ్య సందర్భంలో వారు శ్రీ శ్రీ శ్రీ నీలకంటేశ్వర స్వామి వారి పాదాల వద్ద శరణాగతి చేసి, స్వామివారి అపార కరుణా కటాక్షన్ని పొందారు.ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని పట్టణ మరియు గ్రామీణ ప్రజలందరిపై స్వామివారి ఆశీస్సులు సదా నిలిచివుండాలని హృదయపూర్వకంగా ప్రార్థించారు.రైతులకు పాడిపంటలతో సమృద్ధి కలగాలని, వ్యాపారులకు అభివృద్ధి, ఉద్యోగులకు స్థిరత్వం మరియు కుటుంబ సౌఖ్యం లభించాలని, ప్రతి ఇంటిలో శాంతి, ఆనందం, ఐక్యత వెలుగొందాలని స్వామివారిని భక్తి భావంతో వేడుకున్నారు. ఎలాంటి కలహాలు, కష్టాలు తలెత్తకుండా ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించాలని, పిల్లలకు విద్యాబుద్ధులు వికసించాలని, యువతకు సద్గమనం కలగాలని, మహిళలకు గౌరవం, భద్రత లభించాలని స్వామివారి దివ్య కృప ప్రతి ఒక్కరిపై కురవాలని ప్రార్థనలు చేశారు.శ్రీ శ్రీ శ్రీ నీలకంటేశ్వర స్వామి వారి అనంత అనుగ్రహంతో ఎమ్మిగనూరు నియోజకవర్గం సర్వతోముఖాభివృద్ధి సాధించాలని, ప్రజలందరూ ధర్మమార్గంలో నడుస్తూ, ఆధ్యాత్మిక శాంతి, ఐశ్వర్యాలతో పరిపూర్ణమైన జీవితం గడపాలని ఈ పవిత్ర సందర్భంలో ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు పట్టణ మునిసిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ఇంచార్జులు, వార్డు నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీ, వార్డు మెంబర్లు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర/జిల్లా/నియోజకవర్గ/పట్టణ/మండలాల కమిటీల సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# కొక్కెరంచ గ్రామములో సభ

**ఉదయం న్యూస్ ప్రతినిది ఆత్మకూరు**



ఈరోజు కొత్తపల్లి మండలం కొక్కిరంచ గ్రామంలో సచివాలయం దగ్గర గ్రామ సభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో గ్రామ ప్రెసిడెంట్ శ్రీ. విష్ణువర్ధన్ రెడ్డి మరియు ఎజూబజూ స్కూల్ హెడ్ మాస్టర్ పుష్పావతమ్మ పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ స్కూల్ పరిసరాలను శు భ్రంగా ఉండేటట్లు మన అందరి భాద్యత అన్నారు.సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి స్పందించి స్కూల్ కు ఒక కుళాయి ఒక సీసీ కెమెరా అధికారులతో చర్చించి ఏర్పాటు చేద్దాము అని అయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శి కోదండరాం అధ్యక్షత వహించి గ్రామములో సమస్యలు ఉంటే తెలుసుకొని వాటిని పరిష్కరించటమే కార్యక్రమం ఉద్దేశ్యం అని అయన తెలిపారు.అందరు ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచాలన్నారు.ఇంటి పన్ను సకాలంలో చెల్లించాలన్నారు. గ్రామ సర్పంచ్ శ్రీ. విష్ణువర్ధన్ రెడ్డి అడిగిన వెంటనే స్పందించి వెంటనే పనులు చేస్తున్నారు అని అభినందించారు.అతీవస్త్రం టెక్నికల్ అసిస్టెంట్ బాలకృష్ణ మాట్లాడుతూ ఏప్రిల్ నుండి వికసిత్ భారత్ ద్వారా 125 రోజులు ఉపాధి, నిరుద్యోగ భృతి, నిర్ణీత సమయంలో చెల్లింపులు, అలస్యానికి పరిహారం,గ్రామ ప్రాణాలిక లో అన్ని పథకాలు అనుసందానం, సాంకేతిక పరిజ్ఞానం తో కూడిన కూలి హాజరు నమోదు మొదగునవి ఈ చట్టం ద్వారా కల్పించ బడతాయి అన్నారు.200 రోజులు పనిదినాలు, 700 రూపాయలు వేతనం, సకాలంలో వేతనాలు, అతీవస్త్రం పేరు మార్చకూడదు వినతులతో కూడిన మెమోరాండం టెక్నికల్ అసిస్టెంటకు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో సచివాలయం అధికారులు నాగన్న, సుందర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి జాతర సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు శ్రీ శ్రీ శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా సాయంత్రం నిర్వహించనున్న రథోత్సవం అత్యంత వైభవంగా, విజయవంతంగా జరగాలని ఆకాంక్షంచారు. రథోత్సవం సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు, భద్రతా చర్యలు ముందుగానే చేపట్టామని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి గారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ గారు, ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, భక్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ పాఠశాలలకు 500, గిరిజన పాఠశాలలకు 121 ముస్తాబు కిట్ల పంపిణీ

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్**



పాఠశాల విద్యార్థుల్లో వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో నంద్యాల జిల్లాలోని 235 జిల్లా పరిషత్ పాఠశాలలకు 500 ముస్తాబు కిట్లు, గిరిజన ప్రాంతాల పాఠశాలలు మరియు వసతి గృహాలకు 121 ముస్తాబు కిట్లు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వెల్లడించారు. సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 500 ముస్తాబు కిట్లను జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డికి కలెక్టర్ అందజేశారు.లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు పరిశుభ్రత అలవాట్లను చిన్న వయసులోనే అలవర్చుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఎదుగుతారని అన్నారు. విద్యార్థులు అనారోగ్యానికి గురికాకుండా ప్రతి తరగతి గదిలో "ముస్తాబు కార్నరు ఏర్పాటు చేసి కిట్ లో వున్న అద్దం, దువ్వెన, నెయిల్ కట్టర్, హ్యాండ్ వాష్, శానిటైజర్ వంటి అవసరమైన వస్తువులు అందుబాటులో ఉంచాలని డీఈఓను ఆదేశించారు. విద్యార్థులు ఆరోగ్యంగా, ఉల్లాసంగా ఉండే విధంగా ఈ కిట్ల వినియోగం జరగాలని, పరిశుభ్రత పాటించే విద్యార్థులను "పరిశుభ్రత నాయకులు"గా నియమించి చేతులు కడుక్కోవడం, వ్యక్తిగత శుభ్రత అలవాట్లను పర్యవేక్షంచే బాధ్యతలు అప్పగించనున్నట్లు తెలిపారు. అలాగే చేతులు కడుక్కునే సరైన విధానం, గోళ్లు కత్తిరించడం, జుట్టు శుభ్రత, మరుగుదొడ్డి వినియోగం వంటి అంశాలపై పిల్లలకు సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన పొందడమే కాకుండా, ఇంటికి వెళ్లిన తర్వాత కూడా పరిశుభ్రతను ఎలా పాటించాలన్న విషయాలను తమ తల్లిదండ్రులకు వివరించే విధంగా అవగాహన కల్పించబడుతోందన్నారు.లిఅదేవిధంగా గిరిజన ప్రాంతాల్లోని వసతి గృహాలకు 121 ముస్తాబు కిట్లను అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. డోన్, బేతంచెర్ల మున్సిపల్ కమిషనర్ల సహకారంతో మరో 50 కిట్లను గురుకుల పాఠశాలలకు అందజేస్తున్నామన్నారు. అలాగే పశుసంవర్ధక శాఖ నుంచి 150 కిట్లు, వ్యవసాయ శాఖ నుంచి 30 కిట్లు సేకరించి బీసీ, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లకు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. పరిశుభ్రతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం "ముస్తాబు"

కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంపై జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ శ్రీ శ్రీ నిలిగెంటేశ్వర స్వామి ని దర్శించుకున్న ఎమ్మిగనూరు వైసీపీ ఇన్చార్జి రాజీవ్ రెడ్డి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలోని తేరు బజార్ సమీపంలో ఉన్న ప్రసిద్ధ శ్రీ నీలకంఠేశ్వర స్వామి ఆలయాన్ని గౌరవ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు మరియు రాష్ట్రకార్యదర్శి ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి గారు దర్శించుకున్నారుఎమ్మిగనూరు జాతరను పురస్కరించుకొని ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారుఈ సందర్భంగా స్వామివారికి పూలమాలలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, జాతర విజయవంతంగా జరగాలని ప్రార్థించారుఅనంతరం జాతరను భక్తులకు సౌకర్యవంతంగా, శాంతియుతంగా మరియు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేపట్టాలని ఆలయ ధర్మ కర్తలకు ఎమ్మిగనూరు ఇంచార్జ్ రాజీవ్ రెడ్డి గారు సూచించారు ముఖ్యంగా భద్రతా ఏర్పాట్లు, వీధి దీపాల ఏర్పాటు,తాగునీటి సౌకర్యాలు ఇతర మౌలిక వసతులుసక్రమంగా కల్పించాలని స్పష్టంగా ఆదేశించారుఅలాగే భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో జాతరను విజయవంతం చేయాలని ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు మరియు ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి గారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు

# ప్రధానోపాధ్యాయుడు మృతి.. పలువురు సంతాపం..

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



మండల కేంద్రమైన చాగలమర్రిలోని ఎస్టీ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న అయ్యల విజయ్ కుమార్ (53) మృతి చెందాడు. విజయ్ కుమార్ మూర్తి పట్ల పలువురు ప్రముఖులతోపాటు, ఉపాధ్యాయ సంఘం నేతలు, ప్రజా ప్రతినిధులు, దళిత సంఘ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. గత నెలలో నంద్యాల శాంతిరాం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడుగా పనిచేసి పలువురి ప్రశంసలు అందుకున్న విజయ్ కుమార్ మృతి చెందడం బాధాకరమని పలువురు పేర్కొన్నారు.

# పెరూ షామన్ల జ్యోతిష్యం నిజమయ్యిందా

పెరూ:వెనెజువెలాపై అమెరికా మెరుపు దాడులు, ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురోని అదుపులోకి తీసుకున్న అంశం ప్రపంచాన్ని షేక్ చేస్తోంది. రాత్రికి రాత్రే జరిగిన ఈ పరిణామంతో యావత్ ప్రపంచం షాక్ అయ్యింది. అయితే, ఈ ఆపరేషన్ గురించి ముందుగానే చెప్పారు పెరూలోని షామన్లు. అవును, ప్రపంచాన్ని షాక్‌కు గురి చేసిన ఈ అంశాన్ని ఘటనకు కొన్ని రోజుల ముందే చెప్పారు. కానీ, ప్రపంచమే పెద్దగా పట్టించుకోలేదు. ఇప్పుడు అది నిజమవడంతో షామన్ల ప్రిడిక్షన్‌పై పెద్ద చర్చ నడుస్తోంది.డిసెంబర్ 29వ తేదీన షామన్ల బృందం పెరూ రాజధాని లిమాలోని సముద్రం ఒడ్డున ఒక వార్షిక ధార్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు రాబోయే సంవత్సరానికి సంబంధించి జోష్యం(ప్రిడిక్షన్) చెబుతారు. సాంప్రదాయ ఆండియన్ పోంచోలు, శిరస్త్రాణాలు ధరించి.. అంతర్జాతీయ సంబంధాల గమనం, కొనసాగుతున్న సంఘర్షణలు, ప్రపంచ దేశాల నాయకుల విధిని అంచనా వేస్తుంటారు. ఈ క్రమంలోనే.. వెనెజువెలా నాయకుడు మదురో భవిష్యత్‌ను కూడా షామన్లు చెప్పారు. మదురోను పదవి నుంచి తొలగిస్తారని.. ఆయనను తొలగించడంలో ట్రంప్ కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు.

'అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మదురోను పదవి నుంచి తొలగిస్తాడని ముందే గ్రహించాము. ఆయనను వెళ్లిపోవాలని.. పదవీ విరమణ చేయాలని కోరాము.

# సవాళ్లతో ఎంతకాలమీ మోసాలు !

ప్రభుత్వాలు నడపడమంటే సవాళ్లు విసురుకోవడంలా ఉంది. కృష్ణా,గోదావరి జలాలపై తెలంగాణలో రాజకీయం తారాస్థాయికి చేరింది. అసెంబ్లీలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే..దానిని బహిష్కరించి, అసెంబ్లీకి రాకుండాపోయిన బిఆర్ఎస్ ఆదివారం ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఎవరి కోసం అన్నది చెప్పాలి. అసెంబ్లీలో చర్చించాల్సిన విషయంపై పార్టీ ఆఫీసులో కూర్చుని కాకమ్మ కబుర్లు చెప్పడం ఎవరిని మోసం చేయడానికి అన్నదే ప్రశ్న. అదే విషయం అసెంబ్లీలో ఎందుకు చెప్పలేక పోయారు. గత పదేళ్లలో చేసిన దుర్మార్గాలను కప్పిపుచ్చి, తెలంగాణ ప్రజలక చేసిన ద్రోహాన్ని మరచి పోయి, తెలంగాణను దోచుకుని అప్పులకుప్ప చేసిన బిఆర్ఎస్ ముందు..పదేళ్ల పాపాలపై చర్చించాలి. ప్రజలకు సమాధానం చెప్పాలి. తప్పులు చేయడం, అప్పులు చేయడం సవాళ్లు విసురుకోవడం అన్నది పరిపాటిగా మారింది. ఇది కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ వ్యవహారం కాదు. ఇది తెలంగాణ ప్రజల వ్యవహారం. ఇరు పార్టీలు సవాళ్లతో సాగడం వల్ల నష్టపోయేది ప్రజలు తప్ప వీరు కాదని గుర్తించాలి. ఉచిత పథకాలు, సంక్షేమం పేరుతో ఖజానాను లూటీ చేయడంలో ఇద్దరూ పోటీ పడ్డారు. అప్పుడు బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ పోటీ పడుతూనే ఉంది. రాష్ట్రంలో కనీసం కొత్తగా రోడ్లు లేకున్నా దెబ్బతిన్న రోడ్డు వేయకుండా చోద్యం చూస్తున్నారు. కాళేశ్వరం, దరణి, ఫోన్ ట్యాపింట్ కేసుల్లో రెండేళ్లు గడిచినా గుండుసూది మొనంత కూడా ముందుకు సాగడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఆర్థిక పరిస్థితిపై అవగాహన లేకుండా హామీలు ఇచ్చి, ఇప్పుడు ఆ హామీలను అమలు చేయలేక దిక్కులు చూస్తోంది. దీంతో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. అయితే, ఈ విషయంలో ఆ పార్టీని తప్పు పట్టాల్సింది కూడా లేదు. నాడు కేసీఆర్ అయినా, నేడు రేవంత్ రెడ్డి అయినా తమ సొంత ఆస్తులు అమ్మి పథకాలను అమలు చేయడం లేదు. అందుకే హామాలపైనా సవాళ్లు విసురుతున్నారు.ఈ ఇరువురు కూడా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్న తీరు దారుణం కాక మరోటికాదు. జీతాలకు కూడా సక్రమంగా లేని దుస్థితికి తెలంగాణను తీసుకుని వచ్చారు.. అందుకే ప్రజలు కూడా గత కొన్నేళ్లుగా అమలవుతున్న పథకాలను తమ హక్కుగా భావిస్తున్నారు. ఉచిత పథకాలకు ప్రజలు బానిసలు కావడంతో వీరి ఆటలు సాగుతున్నాయి. అధికారం నిలబెట్టుకోవడమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారు.ఎన్నికల రేసులో వెనుకబడి పోకూడదని రాజకీయ పార్టీలు పథకాల ప్రకటనలో పోటీ పడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో ఇది చూడవచ్చు. అప్పుల కారణంగా అవసరమైన మౌలిక వసతులు ఏమాత్రం మెరుగుపడ్డం లేదు. రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. తెలంగాణకు అయినా, ఆంధ్రప్రదేశ్‌కు అయినా ఇంతకన్నా తలవంపు మరోటి ఉండదు. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధులు ఉండవు. సంక్షేమ వసతి గృహాల మెస్ బిల్లులు కూడా సకాలంలో చెల్లించరు. దీంతో ఆహార నాణ్యత లోపిస్తోంది. ప్రభుత్వ ఆస్పత్రులలో సిబ్బంది కొరత ఉండనే ఉంది. అత్యవసరమైన మందులు ఉండవు. ఇలా చెప్పుకొంటూ పోతే లెక్కలేదు. ఇవన్నీ ఇప్పుడు అధికారం కోల్పోయిన బిఆర్ఎస్, వైకాపాలకు విమర్శల అస్త్రాలకుగా మారాయి. తాము అధికారంలో ఉన్నప్పుడు ఈ రంగాలను ఉద్దరించినట్లు మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు కూడా పేరుకుపోతున్నాయి. పదవీ విరమణ సందర్భంగా ఉద్యోగులకు చెల్లించాల్సిన మొత్తాలను చెల్లించలేక పదవీ విరమణ వయసు పెంచుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇవే పరిస్థితులు దాపురించాయి. సూపర్ సిక్స్ అమలు చేయడం లేదుని కూటమిపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఒత్తిడి తెస్తున్నారు. నిన్నటిదాకా జగన్‌రెడ్డి అప్పులు చేయడం, తాకట్టు పెట్టడం చేశారు. ఇప్పుడు చంద్రబాబు అదే పని చేస్తారు. అంతిమంగా మునిగిపోయేది రాష్ట్రమే. చంద్రబాబు కంపెనీలుగానీ, జగన్‌రెడ్డి కంపెనీలుగానీ ఆ నష్టాలను భరించవు. ఈ ఇద్దరు తమ వ్యాపారాల నుంచి ప్రజలకు పంచరు. రెండు రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలు చెల్లించాల్సిన బకాయిలు లక్షల కోట్లకు చేరాయి. చిన్నా చితకా పనులు చేసిన వారు సకాలంలో బిల్లులు పొందలేక నలిగిపోతున్నారు. ఇప్పుడు బిల్లులు చెల్లించడానికి కూడా కమిషన్లు తీసుకోవడం ప్రారంభించారన్న విమర్శలు వస్తున్నాయి. ఒకరిద్దరు మంత్రులు అదేపనిగా వసూళ్ల దందాకు తెరలేపారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఇటీవల ఆరోపించారు. వారిపై నిఘా పెట్టామన్నారు. సంక్షేమం పేరిట పంపకాలకు పాల్పడుతూ మరో వైపు అవినీతికి గేట్లు ఎత్తుతున్నారు. ఈ అవినీతి సొమ్ములో కొంత మొత్తాన్ని ఎన్నికల సమయంలో ప్రజలకు పంచుతున్నారు.

# కొండపాక మండలం మర్పడగ గ్రామంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పలు పర్యటనలు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న బోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షత్రస్థాయిలో పరిశీలించారు. మెను ప్రకారం కిచిడీ, కూర, గుడ్డు వండినట్లు సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. వంట గది పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. భోజనం చేస్తున్న విద్యార్థులతో ఆహారం బాగుందా రుచిగా వండుతున్నారా అని ఆప్యాయంగా పలకరించారు. కామన్ డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని విద్యార్థులకు క్రమశిక్షణ తో చదువు నేర్పించాలని ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులను ఆదేశించారు. అసంపూర్తిగా ప్రహరీ గోడ, టాయిలెట్స్ నిర్మాణం ఉన్నాయని ప్రిన్సిపల్ కలెక్టర్ దృష్టికి తేగా సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ టాయిలెట్స్ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఫోన్ ద్వారా ఆదేశించారు.

గ్రామంలోని పల్లెదవాఖనా ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. దవాఖాన మొత్తం కలియ తిరిగారు. లోపల చెత్త చెదారం లేకుండా శుభ్రం చేయించాలని పంచాయతీ సెక్రటరీని ఆదేశించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. రిజిస్టర్ లు తనికి చేశారు. గ్రామంలోని ప్రెగ్నెన్సీ మహిళల టిబి, షుగర్ పేషంట్ లను తరుచు మానిటర్ చెయ్యాలని తెలిపారు. గ్రామంలో శానిటేషన్ డ్రైవ్ ను పరిశీలించారు. మోరీలలో చెత్త చెదారం ఉండి నీటి నిల్వలు చూసి అసహనం వ్యక్తం చేశారు. నీటి నిల్వలలో దోమలు రావడం వలన అంటువ్యాధులకు కేంద్రంగా ఉంటాయని వారం లోపు గ్రామం మొత్తం శానిటేషన్ డ్రైవ్ పూర్తి చెయ్యాలని పంచాయతీ కార్యదర్శి ను ఆదేశించారు.

# అధికారులకు వినతిపత్రం సమర్పించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు, ఉపాధి కూలీలు.

**రుద్రవరం ఉదయం న్యూస్**

రుద్రవరం మండలం చిన్న కంబలూరుగ్రామంలో జరిగిన గ్రామసభలో వ్యవసాయ కార్మికులు, రైతులు కూలీల కు నష్టం కలిగించే విధంగా కేంద్రం ప్రవేశపెట్టిన వికసిత భారత రోజ్‌గార్ అజీవిక మిషన్ గ్రామీణ, వీబీ –జి ఆర్ ఏ ఎం జి చట్టాన్ని రద్దు చేయాలని,2005 మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పునరుద్ధరించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి టి .రామచంద్రుడు ఆధ్వర్యంలో గ్రామ ఉపాధి కూలీలు అంతా కలిసి గ్రామ పంచాయతీ కార్యదర్శి అరవింద్ నాయక్ కి వినతి పత్రంసమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు రామచంద్రుడు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తనకున్న సంఖ్యాబలాన్ని ఉపయోగించుకొని ప్రతిపక్ష సభ్యుల అభిప్రాయాలను లెక్కచేయకుండా దేశంలోనే గ్రామీణ పేదలందరికీ నష్టం కలిగించే విధంగా వీబీ –జి ఆర్ ఏ ఎం జి చట్టాన్ని తెచ్చిందని, స్వాతంత్ర సమర యోధుడు, జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించి తన రాజకీయ దురుద్దేశాన్ని చాటుకుందని, మీరు ఒకటే కాకుండా గతంలో ఉన్న చట్టంలోని అనేక అంశాలను సవరించిందని అన్నారు. ఫలితంగా పని కోరే ప్రతి



గ్రామీణ కుటుంబానికి చట్టబద్ధమైన ఉపాధిని నిరాకరిస్తుందన్నారు. పనిని బట్టి నిధులు కాకుండా నిధులను బట్టి పనిని సవరణ చేశారని, దీనిలో పని డిమాండ్ అనే అంశం లేకుండా పోయిందన్నారు. అంతేకాకుండా కేంద్రం రాష్ట్రాలకు కేటాయించే నిధులను స్వేచ్ఛగా వినియోగించే నిర్ణయించే అధికారం రాష్ట్రాలకు పోతుందన్నారు. అంతేకాకుండా వ్యవసాయ పనుల సీజన్లో 60 రోజుల పాటు పనిని నిలిపి వేయాలని వంకతో కూలీలందరికీ ఉపాధి లేకుండా పని దినాలను తగ్గించే చర్య చేయబడుతుందన్నారు. గతంలో 90 శాతం నిధులు కేటాయించే కేంద్ర ప్రభుత్వం, ప్రస్తుతం తన వాటా తగ్గించుకొని కేవలం 60 శాతం నిధులు మాత్రమే కేటాయిస్తామని చెప్పి బలవంతంగా రాష్ట్రాల మీద భారం మోపుతున్నది. ఇప్పటికే నిధుల లేమితో బాధపడుతున్న రాష్ట్ర ప్రభుత్వాలు 40 శాతం నిధుల్ని కేటాయించలేక క్రమంగా రాష్ట్రం కేంద్రం కలసి కూలీలకు ఉపాధి లేకుండా చేసేందుకే పన్నాగం పన్నుతున్నాయన్నారు. అందువల్ల మా విన్నపాన్ని గ్రామసభలో పాల్గొన్న అధికారులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టికి తీసుకువెళ్లాలని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మళ్లీ పునరుద్ధించాలని, కూలీలకు నష్టదాయకమైన కొత్త చట్టాన్ని రద్దు చేయాలని, పని దినాల సంఖ్యను 200 రోజులకు పెంచాలని, కనీస వేతనం రోజుకు 700 రూపాయల కంటే తక్కువ కాకుండా చూడాలని, వారానికి ఒక్కసారి వేతనాలు చెల్లించాలని, ఉపాధి పనుల పర్యవేక్షణ మరియు ప్రణాళికల కోసం గ్రామ సభలకు పూర్తి అధికారం ఇవ్వాలని, వ్యవసాయం మరియు అనుబంధ రంగాలతో ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేసి వ్యవసాయ సంక్షభం, గ్రామీణ పేదల అప్పుల భారం, వలసల నివారణ, రైతుల ఆత్మహత్యల నివారణ చేసే విధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణఉపాధి హామీ చట్టం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేటి లు, పి రామకృష్ణారెడ్డి, కంబన్న కూలీలు పాల్గొన్నారు.

# అఖిల భారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



అఖిలభారత రెడ్డి సంఘం ఆధ్వర్యంలో జనవరి 11వ తేదీ ఆదివారం బద్వేలు బాలుర హై స్కూల్ నందు. బద్వేలు అఖిలభారత రెడ్డి సంఘం బద్వేలు వారు నిర్వహించే ముగ్గుల పోటీలలో నియోజకవర్గ వ్యాప్తంగా ఏడు మండలాలకు చెందిన మహిళలు కుల మతాలకు అతీతంగా పాల్గొనవచ్చునని అఖిల భారత రెడ్డి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేండ్ల. వెంకటసుబ్బారెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు ఒంగోలు నరసింహారెడ్డి తెలిపారు ఈ ముగ్గుల పోటీలలో పాల్గొనే మహిళలు వారి పేరు ఊరు 100/–రూ,, రుసుం చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని అదేవిధంగా తెలుగు సాంప్రదాయం ఉట్టిపడే విధంగా ముగ్గులు వేయవలెనని , ఈ ముగ్గులను న్యాయ నిర్ణీతలు పరిశీలించి విజేతలైన ముగ్గురికి మహిళలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులు, మిగిలిన మహిళలకు ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా ముగ్గుల పోటీ లలో పాల్గొనే మహిళలు చుక్కల ముగ్గులు మాత్రమే వేయవలెనని వాటిని మాత్రమే పరిగణలోకి తీసుకొని పడుతుందని వారికి 1గం,, సమయం మాత్రం కలదని ముగ్గుల పోటీలలో పాల్గొనే వారు రంగులు, ముగ్గు పిండి, ఇతర వస్తువులు వారి వెంట తెచ్చుకోవాలని అదే విధంగా జనవరి 10 తేదీ లోపల ఫోన్ నెంబర్ 7013244794 కు చేచి మహిళలు పేర్లు నమోదు చేసుకోవాలని, నమోదు చేసుకున్న వారు మాత్రమే ముగ్గుల పోటీలలో పాల్గొనాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు తుమ్మలూరు సరస్వతి, జిల్లా కార్యదర్శి మాచుపల్లి వెంకట కృష్ణారెడ్డి, బద్వేలు మండల అధ్యక్షుడు బిజి వేముల రమణారెడ్డి, నారాయణమ్మ, పాల్గొన్నారు

# పట్టాదారు పాసు పుస్తకం పై రాజముద్రే రైతుకు శ్రీరామరక్ష

**నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు**

**నరసరావుపేట, ఉదయం న్యూస్, జనవరి 05 :**



రైతును రాజు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం -- రాజముద్ర తో కూడిన పాసు పుస్తకాలను అరవింద బాబు రైతులుకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్ బాబు మాట్లాడుతూ, పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని, పల్లెలు అభివృద్ధి చెందుతేనే తద్వారా రాష్ట్రం తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు తెలిపారు. రొంపిచర్ల మండలం సుబ్బయ్యపాలెం గ్రామంలో రైతులకు రాజముద్ర తో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ రైతుల సంక్షమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని తెలిపారు. రైతుల సంక్షమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో నూతన పథకాలను ప్రవేశపెట్టిందని రైతులందరూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గత ప్రభుత్వంలో రైతుల సొంత భూములకు చెందిన పట్టాదారు పాస్ పుస్తకాలపై అప్పటి ముఖ్యమంత్రి ఫోటో వేసుకోవడం రైతులు ఆందోళన చెందారన్నారు. రైతులకు చెందిన పొలం గట్లపై కూడా గత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోతో కూడిన హద్దురాళ్లను ఏర్పాటు చేయటం రైతులు మరింత భయాందోళనకు గురయ్యారు అన్నారు. అప్పుడు తెలుగుదేశం పార్టీ పుస్తకాలపై ఫోటోలు వేసుకోవడం పొలాల హద్దురాళ్ళపై జగన్మోహన్ రెడ్డి బొమ్మలు వేయటం తెలుగుదేశం పార్టీ తీవ్రంగా వ్యతిరేకించిందని గుర్తు చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు చెందిన పట్టాదారు పాసు పుస్తకాలపై రాజముద్ర ఉండాలని నూతన పాస్ పుస్తకాలు పంపిణీకి రంగం సిద్ధం చేశారన్నారు. రాష్ట్రంలో రైతులందరికీ రాజముద్రలతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీకి సర్వం సిద్ధం చేశారన్నారు. రొంపిచర్ల మండలంలో 13104 మంది రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తురిమెళ్ళ రెవిన్యూ డివిజన్ పరిధిలో 1833 రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ చేయడం జరిగిందన్నారు. గడచిన ప్రభుత్వంలో గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై విచ్చలవిడిగా అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. గ్రామాల్లో యాక్టివ్ గా ఉండే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అక్రమంగా గంజాయి అక్రమ వద్దం కేసులు బనాయించి భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు. గత ప్రభుత్వ అరాచకాలు తట్టుకోలేక కొందరు నాయకులు కార్యకర్తలు గ్రామాలను విడిచి దూరంగా బ్రతికారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ కా నాయకులు కార్యకర్తలు ప్రశాంతంగా తమ ఇళ్లల్లో ఉంటున్నారని తెలిపారు. టిడిపి నాయకులు పల్లెల నాగిరెడ్డి, ఇంటూరు ప్రసాదు, గాడిపర్తి సురేష్, ఇంటూరి చిన్న వెంకటరావు, మొండితోక రామారావు, గాడిపర్తి వెంకటేశ్వరరావు, ఇంటూరి వేణు, పులుకూరి జగ్గయ్య, వడ్లమూడి కిషోర్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సంక్రాంతి -- స్వచ్ఛ గ్రామ పంచాయతీల కార్యక్రమంలో




**నరసరావుపేట, ఉదయం న్యూస్, జనవరి 05 :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ గ్రామపంచాయతీలు కార్యక్రమంలో భాగంగా నరసరావుపేట నియోజకవర్గం లోని రొంపిచర్ల మండలం సుబ్బయ్యపాలెం గ్రామంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలో శాస్త్రీయ విధానంలో ఘన వ్యర్థాల నిర్వహణ, చెత్త కుప్పలు లేని గ్రామాలుగా అభివృద్ధి చెందినందుకు గ్రామ ప్రజలందరూ కృషి చేయాలని తెలిపారు. అన్ని గ్రామాల్లో వర్మీ కంపోస్ట్ తయారీ ప్రక్రియ మొదలుపెట్టాలని సూచించారు. గ్రామంలో రహదారులు వెంబడి ఉన్న పేడ దిబ్బలను రైతులు స్వచ్ఛందంగా తొలగించాలని కోరారు. గ్రామంలో యువకులందరూ ఓ కమిటీగా ఏర్పడి గ్రామంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు చొరవ చూపించాలని పిలుపునిచ్చారు. గ్రామంలో ప్రతిరోజు ఉదయం చెత్తను సేకరించేందుకు గ్రీన్ అంబాసిడర్లను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలందరూ తమ ఇంటి నుండి వచ్చే చెత్తను గ్రీన్ అంబాసిడర్లకు అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి నర్సరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు, డ్వామా పీడీ, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ, ఎస్ ఈ, సొసైటీ చైర్మన్ ఇంటూరి ప్రసాద్, నాగిరెడ్డి, గాడ్డుపర్తి సురేష్, పులుకూరి జగ్గయ్య, ఎంపీడీవో, ఎమ్మార్వో, సుబ్బయ్యపాలెం మరియు తురుమెల్ల గ్రామ నాయకులు ఉమ్మడి కుటమి నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.ద

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి.

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం విబిజి రాంజీ ను రద్దు చేయాలి.రాష్ట్ర ప్రభుత్వాలపై బారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వ కుట్రాలను కూటమి ప్రభుత్వం వ్యతిరేకించి శాసనసభలో తీర్మానం చేయాలని వ్యవ సాయ కూలీలకు 200 రోజులకు పెంచాలని రోజు కూలి ఎనిమిది వందల రూపాయలు ఇవ్వాలని మునపటిలాగే ఉపాధి హామీకి 90 శాతం నిధులను కేంద్రమే కేటాయించి రాష్ట్ర ప్రభుత్వాలపై భారాన్ని తగ్గించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి మేరకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆళ్లగడ్డ సమితి ఆధ్వర్యంలో
ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారిని కలిసి వినతి పత్రం అందజేసిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.బాబా



ఫక్రుద్దీన్ సిపిఐ ఆళ్లగడ్డ కార్యదర్శి కె భాస్కర్ సిపిఐ నాయకులు బాల నరసింహులు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రం తెచ్చిన వి బి జి.రామ్ జీ చట్టం వల్ల ఉపాధి హామీ నిధులు రాష్ట్రమే 40% భరించాల్సి వస్తుందని దీనివల్ల ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నటువంటి మన రాష్ట్రం తీవ్రంగా నష్టపోవాల్సిన అవసరం ఉంది కాబట్టి రాష్ట్రంలో ఉన్న పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులు అసెంబ్లీలో తీర్మానం చేసి కొత్త చట్టాన్ని వ్యతిరేకించి కేంద్రానికి బిల్లు పంపేలా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రివర్యులు ఉప ముఖ్యమంత్రివర్యులు కేంద్రం పైన ఒత్తిడి తేవాలని అన్నారు దీనివల్ల ఉపాధి హామీ చట్టం నిర్వీర్యమయ్య ప్రమాదం ఉందని కావున మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా ఉంచి రాయలసీమలో వ్యవసాయ కూలీలు వలసలు నివారించివ్యవ సాయ కూలీలను ఆదుకోవాలని చట్టాన్ని బయట పెట్టకుండా మేధావులు పౌర సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోకుండా ఉభయ సభలో ఎలాంటి చర్చ లేకుండానే మూజువాని ఓటుతో చట్టాన్ని రూపొందించడం దుర్మార్గమైన చర్యని దీనివల్ల రాష్ట్రాలు ఉన్నటువంటి ఉపాధి కూలీలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందని కాబట్టి రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని దీనిపైన పునరాలోచన చేసి అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి చట్టం రద్దు చేసే విధంగా కేంద్రానికి నివేదికలు పంపాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంగా డిమాండ్ చేస్తామని అన్నారు.

# ఎద్దులదొడ్డి,పెండేకల్ గ్రామాలలో స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ పంచాయితీ కార్యక్రమాలు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**





తుగ్గలి మండల వ్యాప్తంగా గల తుగ్గలి,ఎద్దులదొడ్డి, పెండేకల్ తదితర గ్రామాల యందు మండల స్థాయి అధికారులు స్వచ్ఛ సంక్రాంతి స్వచ్ఛ పంచాయితీ కార్యక్రమం పై గ్రామ సభలను నిర్వహించారు.సోమవారం రోజున ఎంపీడీవో విశ్వ మోహన్,డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి లు ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామ సభలను నిర్వహించారు.ఈ గ్రామ సభలలో భాగంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాలను మరియు గ్రామాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలియజేశారు.గ్రామ వీధులలో ఎటువంటి చెత్తాచెదారం లేకుండా,కాలువలలో ఎటువంటి ప్లాస్టిక్ వర్గాలు లేకుండా వీధులను శుభ్రపరిచి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వారు తెలియజేశారు.సంక్రాంతి పండుగకు గ్రామాలు అన్ని పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలియజేశారు. అదేవిధంగా వికసిత్ భారత్ ఉ జీరాంజీ పథకం ద్వారా వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి ప్రజల కొరకు 125 రోజుల ఉపాధి పని దినాలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వారు తెలియజేశారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎద్దులదొడ్డి సర్పంచ్ రాముల విజయ్,ఎద్దులదొడ్డి శ్రీనివాసులు గౌడ్,బ్రహ్మానంద రెడ్డి,పెండేకల్లు ఎంపీటీసీ రంగన్న,పంచాయతీ కార్యదర్శులు గోపాల్,రామకృష్ణ,శివ,గీత,వెల్ఫేర్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు పులి శేఖర్, సచివాలయ ఉద్యోగులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కె.వి శ్యాంబాబు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల రామకొండ, పెండేకల్లు ఆర్ఎస్,నునుసురాళ్ళ, నల్లగుండ్ల గ్రామాల యందు పలు అభివృద్ధి పనులను పత్తికొండ శాసనసభ్యులు కె.ఈ శ్యాం బాబు సోమవారం రోజున ప్రారంభించారు. ముందుగా రామ కొండ గ్రామంలో గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. అనంతరం పెండేకల్ ఆర్.ఎస్ గ్రామం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెండేకల్ ఆర్ఎస్ నందు వికసిత్ భారత్ జీ రాం జీ పథకంలో భాగంగా అధికారుల ఆధ్వర్యంలో 125 రోజుల ఉపాధి హామీ దినాల పోస్టర్ ను విడుదల చేసి గ్రామ సభను నిర్వహించారు.అనంతరం నునుసురాళ్ల గ్రామం నందు గ్రామ ప్రజల కోసం నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును ఆయన ప్రారంభించారు.చివరిగా నల్లగుండ్ల గ్రామం నందు గ్రామ ప్రజల కొరకు ఇంటింటికి వేసిన త్రాగునీటి కొళాయి లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిడిఓ రామచంద్ర రెడ్డి,ఏపీడి లక్ష్మన్న,పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు,ఎంఈఓ రమా వెంకటేశ్వర్లు,ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి,ఏపీవో హేమ సుందర్,సర్పంచ్ హారిక,సర్పంచ్ సలహాదారులు సుధాకర్ రెడ్డి, మారెళ్ళ సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తిమ్మయ్య చౌదరి,ట్రైబల్ అడ్వైజరి కౌన్సిల్ మెంబర్ వెంకటపతి, మాజీ సర్పంచ్ మసాలా శీను,డాక్టర్ చంద్ర,జనసేన రాజశేఖర్, రాజేష్,ఫీల్డ్ అసిస్టెంట్ నాగరాజు,మాజీ ఎంపీపీ గురు స్వామి, బర్మ వీరేష్, జొన్నగిరి కృష్ణ,నల్లగుండ్ల రవి,నునుసరాల్ల రామాంజనేయులు, టి.ఏ లు,రూరల్ సీఏ పులి శేఖర్,తుగ్గలి జొన్నగిరి ఎస్సైలు నరేష్,మల్లికార్జున, పోలీస్ సిబ్బంది, తదితర కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్ల సాధనకై సహకార సంఘ ఉద్యోగులు రిలే నిరాహార దీక్ష.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



సిరివెళ్ల మండల కేంద్రంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ శిరివెళ్ల బ్రాంచ్ ఎదురుగా సహకార సంఘం సీఈవోలు సిబ్బంది ఉద్యోగులు సోమవారం రిలే నిరాహార దీక్షలు చేశారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ సీఈవోలు యూనియన్ నేత కానాల దస్తగిరి ఆధ్వర్యంలో రుద్రవరం శిరివెళ్ల పెద్దకంబలూరు యాల్లూరు బోయిలకుంట్ల గోస్పాడు తదితర గ్రామాలలో ఉన్నటువంటి సీఈవోలు సహకార సంఘ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు నిర్వహించి బ్రాంచ్ చీఫ్ మేనేజర్ రేణుక అసిస్టెంట్ మేనేజర్లు సుబ్బరాయుడు షేక్షవలి ప్రియలతలకు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈవో యూనియన్ నేత కానాల దస్తగిరి మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం న్యాయబద్ధమైన పోరాటాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యల పరిష్కారానికి పలు ఆందోళన కార్యక్రమాల ద్వారా కృషి చేస్తామని తెలిపారు. సీఈఓ లు మహబూబ్ భేగ్ అత్తర్ హుస్సేన్ భాస్కర్ జనార్దన్ అన్వర్ భాష మరియు సహకార సిబ్బంది పాల్గొన్నారు.

# హార్ట్‌బీట్ తేడా కొడుతుందా?



క్రమరహిత హృదయ స్పందన దీన్నే అరిథ్మియా అని కూడా పిలుస్తుంటారు. గుండె చాలా వేగంగా కొట్టుకోవడం, చాలా నెమ్మదిగా లేదా క్రమరహిత నమూనాలో కొట్టుకునే స్థితిని సూచిస్తుంది. హృదయ స్పందన రేటు, లయను నియంత్రించే గుండె విద్యుత్ వ్యవస్థలో భంగం ఏర్పడినప్పుడు ఇది సంభవిస్తుంది. హార్ట్‌బీట్‌లో అప్పుడప్పుడూ తేడాలు కనిపిస్తే సాధారణ విషయమే.. ఇది అంతగా ప్రమాదం ఉండదు. హృదయ స్పందనలో తరచుగా తేడాలు గుర్తిస్తే.. . గుండె సమస్యలు, అధిక రక్తపోటు, ఒత్తిడి, స్మోకింగ్, ఆల్కహాల్, కెఫిన్ ఎక్కువగా తీసుకోవడం, డ్రగ్స్ వినియోగం, జన్యుపరమైన రుగ్మతలు, హార్మోన్ల మార్పులు వంటి కొన్ని అంశాలు క్రమరహిత గుండె లయలకు కారణాలు.











హార్ట్‌బీట్‌లో తేడాకు గల కారణాలను గుర్తిస్తే.. ఈ సమస్యను పరిష్కరించడం సాధ్యమవుతుంది. కొన్ని లైఫ్‌స్టైల్ మార్పులు.. గుండె సక్రమంగా కొట్టుకునేలా తోడ్పడతాయి. మీ హార్ట్‌బీట్‌లో తేడాలు ఉంటే..

రోజుకు కనీసం 30 నిమిషాల పాటు తక్కువ స్థాయి వ్యాయామాలు చేస్తే.. గుండె పనితీరు మెరుగుపడుతుంది. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే.. గుండె సక్రమంగా కొట్టుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. ఏరోబిక్ వ్యాయామాలు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయని అంటున్నారు. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులతో కూడిన సమతుల్య ఆహారం తీసుకుంటే.. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇది క్రమరహిత హృదయ స్పందనను తగ్గిస్తుంది. పోషకాహారం మీ గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తుంది. ప్రాసెస్డ్ ఫుడ్, వేయించిన ఆహారం, జంక్ ఫుడ్ మీ గుండె ఆరోగ్యాన్ని మరింత దిగజార్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఆహారాలు.. గుండె సమస్యల ముప్పును పెంచుతాయి.

ఒత్తిడి తగ్గించుకోండి.. ఒత్తిడి కారణంగా.. గుండె లయలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. ఒత్తిడి స్థాయిలను తగ్గించుకుంటే.. గుండె సక్రమంగా కొట్టుకుంటుంది. ఒత్తిడిని తగ్గించుకోవడానికి, ధ్యానం, లోతైన శ్వాస వ్యాయామాలు, యోగా , సంగీతం వినండి, నచ్చిన వ్యక్తులతో సమయం గడపండి.

ట్రిగ్గర్స్‌కు దూరంగా ఉండండి.. కెఫిన్, నికోటిన్, ఆల్కహాల్ వంటివి క్రమరహిత హృదయ స్పందనను ట్రిగ్గర్ చేస్తాయి. ఆల్కహాల్, కెఫిన్ ఎక్కువగా తీసుకుంటే.. గుండె లయలో తేడాలు తీవ్రమవుతాయి. మీ గుండె సక్రమంగా ఉండాలంటే.. ఈ అలవాట్లకు దూరంగా ఉండండి.

బరువును కంట్రోల్‌లో ఉంచుకోండి.. బరువును కంట్రోల్‌లో ఉంచుకుంటే.. గుండెపై ఒత్తిడిని తగ్గించుకోవచ్చు, క్రమరహిత హృదయ స్పందనను నిరోధించవచ్చు. అధిక బరువు డయాబెటిస్, కొలెస్ట్రాల్, గుండె లయలో తేడాల ముప్పును పెంచుతుంది.

ప్రశాంతంగా నిద్ర పోండి.. నిద్ర లేమి గుండె లయ అసాధారణతలకు దోహదపడుతుంది. రోజూ రాత్రి 7 నుంచి 8 గంటలు ప్రశాంతంగా నిద్ర పోండి. ప్రశాంతమైన నిద్ర గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. రోజంతా తగినంత మొత్తంలో నీరు తాగడం వల్ల ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుకోవచ్చు. రోజూ కనీసం 2-3 లీటర్ల నీరు తాగడానికి ట్రై చేయండి.

# జుట్టు పొడిబారిందా..



శీతాకాలం చాలామంది ఎదుర్కొనే సమస్య.. పొడిజుట్టు. చలికాలంలో ఉండే చలిగాలుల ప్రభావం మాత్రమే కాకుండా వాతావరణంలో ఉండే తేమ, పొగమంచు.. వంటి వాటి వల్ల కూడా జుట్టు పొడిబారుతుంది. దాంతో జుట్టు నిర్జీవంగా మారడం, చివర్ల చిట్లిపోవడం వంటి సమస్యలు ఎదురువుతాయి. సహజసిద్ధంగానే పొడితత్వం ఉండే జుట్టు ఉన్నవారు.. మరిన్ని సమస్యలు ఎదుర్కోవలసి ఉంటుంది. చలికాలంలో కొన్ని న్యాచురల్ ప్యాక్స్‌తో మీ జుట్టును మృదువుగా, పట్టులా ఉంచుకోవచ్చు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.



అరటిపండుతో.. మీ జుట్టు పొడిబారితే.. బాగా పండిన ఒక అరటిపండు తీసుకొని దానిని మెత్తటి పేస్ట్‌లా చేసుకోవాలి. అందులో రెండు చెంచాల ఆలివ్ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ పేస్ట్‌ను జుట్టుకు అప్లై చేసి 20 నుంచి 30 నిమిషాల పాటు ఆరనివ్వాలి. ఆ తర్వాత షాంపూతో శుభ్రం చేసుకొని కండిషనర్ రాసుకోవాలి. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే.. పట్టులాంటి జుట్టు మీ సొంతం అవుతుంది.



గుడ్డుతో.. గుడ్డులోని తెల్ల సొనకు రెండు చెంచాల చొప్పున శనగపిండి, బాదం పొడి, తగినంత గులాబీనీరు కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి అరగంట ఆగి, గాఢత తక్కువగా ఉండే షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. జుట్టు ఆరోగ్యంగా, మృదువుగా ఉంటుంది.



గుమ్మడికాయతో.. గుమ్మడికాయ మీ జుట్టును ఆరోగ్యంగా ఉంచడానికి ఎంతగానో తోడ్పడుతుంది. గుమ్మడికాయలోని విటమిన్ ఎ, సిలతో పాటు బీటాకెరోటిన్, జింక్, పొటాషియం మీ జుట్టును హెల్తీగా ఉంచుతాయి. కొద్దిగా గుమ్మడికాయ పేస్ట్ తీసుకొని అందులో రెండు చెంచాల తేనె వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కుదుళ్ల నుంచి చివర్ల వరకు అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాలు ఆరనివ్వాలి. ఆ తర్వాత తలస్నానం చేసి మంచి కండిషనర్ అప్లై చేసుకోవాలి. ఈ ప్యాక్ ద్వారా కురులు మృదువుగా, పట్టులా మారతాయి.



మెంతి ప్యాక్.. జుట్టు పొడిబారకుండా... రెండు చెంచాల మెంతిపిండికి నాలుగు చెంచాల కొబ్బరిపాలను కలిపి మెత్తని పేస్టులా చేసుకోవాలి. దీన్ని మాడుకి పట్టించి మృదువుగా మర్దనా చేయాలి. గంట తర్వాత గాఢత తక్కువున్న షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మృదువైన జుట్టు మీ సొంతం అవుతుంది.

గంజితో.. గంజిలో బి, ఇ, సి విటమిన్లు ఉంటాయి. ఇవి వెంట్రుకలకు పోషణనిచ్చి ఆరోగ్యంగా మారుస్తాయి. గంజికి కాస్త మజ్జిగ కలిపి తలకు పట్టించి అరగంట ఆరనివ్వండి. ఆపై తక్కువ గాఢత గల షాంపూతో తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే కుదుళ్లు బలపడతాయి. ఇందులో ఉండే అమైనో ఆమ్లాలు... జుట్టుకి పోషణ అందించి నిగారింపుతో కనిపించేలా చేస్తాయి.

# బరువు తగ్గడానికి ట్రై చేస్తున్నారా..? అయితే ఈ స్నాక్స్ ఆప్షన్స్ మీ కోసమే



మెడిటేరియన్ డైట్ పండ్లు, కూరగాయలు, చిక్కుళ్ళు, తృణధాన్యాలు, గింజలు, నట్స్ వంటి మొక్కల ఆధారిత ఆహారం తీసుకోవాలని చెబుతోంది. అదనంగా, చేపలు, పౌల్ట్రీ, పాల ఉత్పత్తులు, రెడ్‌వైన్ మితంగా తీసుకోవాలని అంటున్నారు. సంతృప్త కొవ్వులు, ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలకు దూరంగా ఉండాలని చెబుతోంది. మెడిటేరియన్ డైట్ ఫాలో అయితే.. బరువు తగ్గడమే కాదు, డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, గుండె సమస్యలు వంటి తీవ్రమైన అనారోగ్యాల ముప్పు కూడా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. మీరు బరువు తగ్గడానికి మెడిటరేనియన్ డైట్ ఫాలో అవుతుంటే.. ఎలాంటి స్నాక్స్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.



ఆలివ్స్.. మీరు మెడిటేరియన్ డైట్ ఫాలో అవుతుంటే.. ఆలివ్స్‌ను స్నాక్స్‌గా తీసుకోవచ్చు. ఆలివ్స్‌లో ఆరోగ్యకరమైన మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి మిమ్మల్ని నిండుగా ఉంచుతాయి. ఆలివ్స్‌లో గుండె ఆరోగ్యానికి తోడ్పడే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.



గ్రీక్ యోగర్ట్.. గ్రీక్ యోగర్ట్‌లో ప్రోటీన్, కాల్షియం అధికంగా ఉంటాయి. ఈ పోషకాలు మీ కడుపును నిండుగా ఉంచుతాయి, అతిగా తినకుండా నిరోధిస్తాయి. తద్వారా మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది. గ్రీక్ యోగర్ట్‌లో కాల్షియం అధికంగా ఉంటుంది. ఇది ఎముకలను బలంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే, లో ఫ్యాట్ గ్రీక్ యోగర్ట్ తీసుకోండి. దాని రుచి, పోషకాలను రెట్టింపు చేయడానికి పండ్లు, నట్స్ యాడ్ చేసుకోండి.



హమ్మస్.. బాదం, వాల్‌నట్‌లు, పిస్తాలు హెల్తీ స్నాక్స్‌కు బెస్ట్ ఆప్షన్స్. వీటిలో గుండె ఆరోగ్యానికి మేలు చేసే కొవ్వులు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. నట్స్ మీరు బరువు తగ్గడానికీ తోడ్పడతాయి. అయితే, నట్స్‌లో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. ఇవి మితంగా తీసుకోవడమే మేలు.



మెడిటరేనియన్ డైట్ యాపిల్స్, నారింజ, బెర్రీలు, ద్రాక్ష వంటి పండ్లు తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఫైబర్, విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. మీరు స్నాక్స్‌గా తాజా పండ్లను తీసుకోండి. డార్క్ చాక్లెట్.. డార్క్ చాక్లెట్‌లో 70% కోకో కంటెంట్ ఉంటుంది. ఇది బెస్ట్ స్నాక్ అని చెప్పొచ్చు. డార్క్ చాక్లెట్‌లో అధికంగా ఉండే.. యాంటాఆక్సిడెంట్లు గుండె, హృదయనాళ ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

# క్రిస్మస్‌కి ఈ స్వీట్స్ చేస్తే ఇంటిల్లిపాది ఎంజాయ్ చేస్తారు..



క్రిస్మస్ వేడుకలకి నెల రోజుల ముందు స్వీట్స్ చేసుకుంటారు. క్రిస్మస్ కోసం ఇంట్లో ఎన్నో స్వీట్స్ తయారు చేస్తారు. మరికొందరు బయటి నుంచి తెచ్చుకుంటున్నారు. క్రిస్మస్ సందర్భంగా ఇలాంటి కేక్స్‌ని ఇష్టంగా తింటారు. మరి అలాంటి కేక్స్‌ని ఇంట్లోనే ఎలా తయారు చేయాలో చూద్దాం.

గులాబీ రేకులు.. వీటిని ఎక్కువగా కేరళలో చేస్తారు. అయితే, మన దగ్గర కూడా వీటిని చాలా మంది ఇష్టంగా చేసుకుని తింటారు. పిండి, చక్కెర, గుడ్లు, కొబ్బరిపాలతో తయారు చేసి నూనెలో డీప్ ఫ్రై చేస్తారు. ఇవి చూడ్డానికి పూరేకుల్లా ఉంటాయి. కాబట్టి, వీటికి ఈ పేరు వచ్చింది.





కజ్జికాయలు.. చూడగానే చాలా మందికి నోరూరుతుంటుంది. ఇవి కూడా క్రిస్మస్ స్వీట్స్‌ల్లో ఒకటి. వీటిని చక్కగా కొబ్బరి, జీడిపప్పు, సెమోలినా, ఎండుద్రాక్షలతో చేస్తారు. బయట క్రిస్పీగా లోపల టేస్టీగా భలే ఉంటాయి. వీటిని హ్యాపీగా తినొచ్చు. వీటిని కర్ణాటక కుస్వార్, గోవాలోని కన్సోడాల్లో ఎక్కువగా చేసుకుని తింటారు.




గవ్వలు.. వీటిని కూడా మంది చేస్తారు. చక్కని స్నాక్స్ అని చెప్పొచ్చు. ఇవి పిల్లలు ఎక్కువగా తింటారు. పిండిని ముద్దని సముద్రపు గవ్వల్లా వీటిని చేసి పాకంలో వేస్తారు. వీటితో కావాలంటే కారం గవ్వలు కూడా చేయొచ్చు. వీటిని ఎక్కువగా గోవా, మహారాష్ట్రలో చేస్తారు.



ప్లమ్ కేక్.. క్రిస్మస్ కేక్స్ అనగానే ప్లమ్ కేక్ చాలా స్పెషల్. ఇది డ్రై ఫ్రూట్స్, నట్స్‌ని ఆల్కహాల్‌లో నానబెట్టిన దానిలో పిండి కలిపి చేస్తారు. ఇది ఎంతో టేస్టీగా ఉంటుంది. ఇది ఇంట్లోనే చేసుకోవచ్చు. లేదా బేకరీల్లో నుంచి తెచ్చుకుని చేయొచ్చు.


# నగలని ఇలా క్లీన్ చేస్తే కొత్తవాటిలా మెరుస్తాయి..













మనం నగల్ని ఎక్కువగా వాడితే త్వరగా మురికి పట్టి చూడ్డానికి పాతవాటిలా కనిపిస్తాయి. అలా కాకుండా ఉండాలంటే వాటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేస్తుండాలి. మరి అలా క్లీన్ చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అవేంటో తెలుసుకోండి.

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా నగల్ని కొత్తవాటిలా మెరిసేలా చేస్తాయి. అందుకే బేకింగ్ సోడాలో నీరు కలిపి పేస్టులా చేయండి. ఆ పేస్టుని బ్రష్ సాయంతో నగలపై అప్లై చేయండి. తర్వాత బ్రష్‌తో రుద్దండి. దీనిని నీటితో క్లీన్ చేయండి. అంతే నగలు కొత్తవాటిలా మెరుస్తాయి. అదే విధంగా కొద్దిగా వేడినీటిలో నగలని నానబెట్టండి. కొద్దిసేపు అలానే ఉంచి తర్వాత మెత్తని బ్రష్‌తో సబ్బు వేసి రుద్దండి. దీని వల్ల నగలు కలీన్ అవుతాయి.

యాంటీ బ్యాక్టీరియల్ క్లీనర్స్.. మన ఇంట్లో కొన్నింటిని క్లీన్ చేసేందుకు క్లీనింగ్ లోషన్స్ ఉంటాయి. వీటిని కొద్దిగా నీటిలో వేసి నగల్ని నానబెట్టి తర్వాత చక్కగా క్లీన్ చేయండి. దీని వల్ల ఆభరణాలు మెరుస్తాయి..

చింతపండు రసం.. రంగు మారిన ఆభరణాలను తెల్లగా మెరిపించాలంటే చింతపండు హెల్ప్ చేస్తుంది. మీ ఆభరణాలని చింతపండు రసంలో నానబెట్టండి. తర్వాత ఓ చిన్న బ్రష్ తీసుకుని సబ్బుతో రుద్దాలి దీని వల్ల నగలు కొత్తవాటిలా మెరుస్తాయి.

నానబెట్టడం.. ముందుగా జ్యువెలరీని క్లీన్ చేయాలంటే సబ్బు నీటిలో నానబెట్టండి. ఇందుకోసం నీటిలో సబ్బుని కలిపి అందులో నానబెట్టండి. అయితే, రంగు పోతుందనేకునేవాటిని అందులో పెట్టొద్దు. బంగారు, వెండి నగల్ని మాత్రమే చేయాలి. తర్వాత చిన్న బ్రష్‌తో క్లీన్ చేయాలి. దీని వల్ల మంచి రంగుతో మెరుస్తాయి.

# మందార... షుగర్ కంట్రోల్ అవుతుందట..




మందారపువ్వులో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. జుట్టు కోసం మందార నూనెని వాడుతున్నారు. దీనిని వాడడం వల్ల జుట్టు ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని వాడడం వల్ల ఎంతో మేలు చేస్తుందని ఆయుర్వేద డాక్టర్ దీక్షా భావ్‌సర్ అంటున్నారు. మందారపువ్వు టీ తాగడం వల్ల ఆరోగ్యానికి ఎలాంటి హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయో తెలుసుకోండి. ఈ మందారపువ్వుని వాడడం వల్ల షుగర్, ఆందళన, తలనొప్పి, కొలెస్ట్రాల్‌ని కంట్రోల్ చేయడం, హార్మోన్ల సమస్యలు, హైబీపి, స్కిన్ ప్రాబ్లమ్స్‌ని దూరం చేస్తుంది. మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది. మందారపువ్వుల్లో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి బాడీలోని కఫ, పిత్త దోషాన్ని బ్యాలెన్స్ చేస్తాయి. మందార పువ్వు మీ మనస్సుని ప్రశాంత పరుస్తుంది. మీ మనస్సుని తేలిగ్గా చేస్తుంది.









మందారలోని ప్రత్యేక గుణాలు ఉన్నాయి. ఇవి మైగ్రేన్, మొటిమలు, చిగుళ్ళ సమస్యల్ని తగ్గిస్తుంది. రెగ్యులర్‌గా తాగితే జీర్ణ సమస్యలు, కడుపు సంబంధిత సమస్యలు దూరమవుతాయని చెబుతున్నారు నిపుణులు.

మందారపువ్వు.. 1 మందారపువ్వు, 3 గ్రాముల బెరడు పొడి, 1 టీ స్పూన్ నల్లమిరియాల పొడి, 1 గ్రాము శొంఠి పొడి, 1 గ్లాసు నీటిలో వేసి అరగ్లాసు అయ్యే వరకూ మరిగించి.. దీనిని 12 వారాల పాటు తాగితే కచ్చితంగా బీపి లాంటి సమస్యలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్



## ఎదురు కాల్పుల్లో 12మంది నక్సల్స్ హతం

రాయపూర్,: ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు తమ ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మృతుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు ఉన్నారు. ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మృతి చెందారు. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం సుక్మా జిల్లా రిజర్వ్ గార్డ్ సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ క్రమంలో పామ్లూరు గ్రామం సమీపంలో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఘటనలో మొత్తం 12 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోగా.. మంగడు మినహా మిగతా వారి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. మరోవైపు.. బీజాపూర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. ఈ ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. కాగా.. గత ఏడాది జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 285 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందారు ఛత్తీస్‌గఢ్‌లో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సల్స్ మృతి చెందినట్టు తెలుస్తోంది. సుక్మా జిల్లాలో తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ ప్రాంతంలో భద్రతా దళాలు భారీ స్థాయిలో ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నాయి. నక్సలైట్ల సంచారం ఉన్నట్టు సమాచారం అందడటంతో జిల్లాకు చెందిన రిజర్వ్ గార్డ్ పోలీసుల బృందం ఈ తెల్లవారుజామున రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే నక్సల్స్, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ప్రస్తుతం ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయి

# ఎన్నికలకు ముందే మహాయతి దూకుడు

## పురపోరులో 68 స్థానాలు చిక్కించుకున్న కూటమి

ముంబై: మహారాష్ట్ర పురపోరులో.. అధికార ప్రభుత్వం విజయకేతనం ఎగురవేసింది. పోలింగ్‌కు ముందే భాజపా నేతృత్వంలోని మహాయుతి కూటమి పలు స్థానాల్లో విజయం సాధించింది. ఎన్నికలు లేకుండానే 68 స్థానాల్లో ఈ కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికలకు

సంబంధించిన నామినేషన్ల ఉపసంహరణ పక్రియ శుక్రవారంతో ముగిసింది. ఈ క్రమంలో ప్రత్యర్థి పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు పోటీ నుంచి వైదొలిగారు. దీంతో పలు స్థానాల్లో పోటీ లేకుండానే విజయం లభించింది. ఇందులో భాజపా 44, ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేన పార్టీకి 22, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ రెండు స్థానాలు గెలుచుకున్నాయి. ఈ ఏకగ్రీవ విజయాలపై అధికార ప్రభుత్వం ఆనందం వ్యక్తంచేసింది. ఈ విజయాలపై శివసేన పార్టీ (ఉద్ధవ్ ఠాక్రే) స్పందిస్తూ.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి కేంద్ర సంస్థలను అడ్డుగా పెట్టుకొని ప్రతిపక్ష అభ్యర్థులను బెదిరించడం, లంచం ఇవ్వడంతో ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కారని ఆరోపించింది. ఇక, బృహన్ ముంబయి మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు 28 కార్పొరేషన్లకు జనవరి 15న ఎన్నికలు జరగనున్నాయి.

# బంగ్లాలో ఆగని దాడులు

ఢాకా: బంగ్లాదేశ్‌లో మరో హిందువు బలయ్యాడు..వరుస దాడులతో హిందువులు భయాందోళనలకు గురవుతున్నారు.బంగ్లాదేశ్ లో మరికొన్ని రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. వరుసగా హిందువులు ప్రాణాలు కోల్పోవడం ఆందోళన రేకెత్తిస్తోంది. ఇటీవల ఖోకన్ చంద్ర దాస్(50) అనే వ్యాపారిపై కొందరు దుండగులు దాడి చేసి.. నిప్పంటించిన సంగతి తెలిసిందే. వారి నుంచి తప్పించుకునేందుకు నాడు చెరువులో దూకిన ఆయన.. తాజాగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు స్థానిక మీడియాలో కథనాలు వస్తున్నాయి. చంద్రదాస్ క్యూర్‌బంగా బజార్‌లో ఔషధాలు, మొబైల్ బ్యాంకింగ్ వ్యాపారం చేస్తున్నారు. ఇటీవల దుకాణాన్ని మూసి ఆటోలో ఇంటికి బయలుదేరగా.. మార్గమధ్యలో కొందరు దుండగులు ఆటోను ఆపారు. పదునైన ఆయుధాలతో చంద్రదాస్‌పై దాడి చేశారు. అనంతరం ఆయన తలపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. వారి నుంచి తప్పించుకునేందుకు రోడ్డు పక్కనే ఉన్న చెరువులోకి దూకేశారు. తర్వాత స్థానికులు ఆయనను కాపాడి.. ఆస్పత్రికి తరలించారు. తమకు శత్రువులు ఎవరూ లేరని, ఆయనపై ఎందుకు దాడి చేశారో తెలియదని ఖోకన్ భార్య సీమా దాస్ పేర్కొన్నారు. విద్యార్థి నాయకుడు ఉస్మాన్ హాదీ హత్యతో దేశంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే దీపూదాస్ హత్య జరిగింది. కొన్ని రోజులకు సామ్రాట్ అనే వ్యక్తి గ్రామస్థుల మూక దాడిలో ప్రాణాలు కోల్పోయాడు.

# కూనంనేనివి దివాళాకోరు రాజకీయం

**మోడీపై వ్యక్తిగత విమర్శలపై మండిపాటు**
**ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి విమర్శలు**



హైదరాబాద్: మోదీపై ఎమ్మెల్యే కూనంనేని వ్యాఖ్యలు రాజకీయ దివాళాకోరుతనాన్ని బయటపెట్టాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాజకీయాల్లో హుందాతనం, పరిణతి అవసరమని చెప్పుకొచ్చారు. అంతేకానీ ప్రధానమంత్రిపై వ్యక్తిగత ధూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు హేయమైనవని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై, దేశాభివృద్ధికి అహోరాత్రులు కష్టపడుతూ, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని దార్శనిక నాయకుడు మోదీ పెంచుతున్నారని అన్నారు. అలాంటి వ్యక్తిపై ప్రజాప్రతినిధి అయిన కూనంనేని.. అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు కిషన్‌రెడ్డి. ప్రజలు అన్నింటినీ గమనిస్తుంటారనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో వారికి ప్రజాస్వామ్య విలువలపై, రాజకీయ వ్యవస్థపై ఏవగింపు కలుగుతోందని తెలిపారు. మోదీపై వ్యాఖ్యలకు గానూ కూనంనేని సాంబశివరావు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ విషయంపై వెంటనే జోక్యం చేసుకుని మరెవరూ.. ఇలాంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయకుండా, సభా మర్యాదలు పాటించేలా చొరవ తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు.



## పేదలకు అండగా నిలవడమే

# సర్కార్ లక్ష్యం

**1994 చట్టంలోని సెక్షన్ 2 ప్రకారం 7991 మంది తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశామని తెలిపారు. అందులో కొందరు ఉద్యోగులు కోర్టుకు వెళ్లి గతం నుంచి రెగ్యులరైజ్ చేయాలని ఆర్డర్ తెచ్చారని ప్రస్తావించారు మల్లు భట్టి విక్రమార్క.**

హైదరాబాద్ పేద, బడుగు వర్గాలు ఆత్మగౌరవంతో జీవించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తేల్చిచెప్పారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ గృహ జ్యోతి వర్తిస్తుందన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా గృహ జ్యోతి పథకం, ఇందిరమ్మ ఇళ్లు, వ్యవసాయ పథకాలు, సోయా కొనుగోలు వంటి ముఖ్య సమస్యలపై చర్చలు జరిగాయి. ముందుగా గృహ జ్యోతిపై ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, నాగరాజు పలు ప్రశ్నలు సంధించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతి పథకం కొనసాగింపుపై సభలో డిప్యూటీ సీఎం స్పష్టతనిచ్చారు. కొత్త దరఖాస్తులు, మార్పులు ? చేర్పులకు ప్రజా పాలన కార్యాలయాల్లో అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 52.82 లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ లబ్ధి చేకూరుతోందని తెలిపారు. గృహ జ్యోతి కోసం ఇప్పటి వరకు రూ.3,593 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లింపులు చేసిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వ్యవసాయం రంగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానిమిస్తూ.. వ్యవసాయ రంగంలో ఆగిన పథకాలను పునరుద్ధరణ చేపడుతున్నామని చెప్పారు. సోయాను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా, కేంద్రం కొనడం లేదని అన్నారు. ఈ

**అర్హులందరికీ గృహ జ్యోతి పథకం వర్తింపు అసెంబ్లీలో డిప్యూటి సిఎం భట్టి వెల్లడి**

# పులుల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

ఆదిలాబాద్ ప్రకృతిని పరిరక్షించుకునే క్రమంలో పులులను కూడా కాపాడుకోవాల్సి ఉంది. ఈ జాతని మనుగడ సాగించేలా పరిస్థితులు కల్పించాలి. పులులను ఉచ్చులో పడేసి చంపడం, కరెంట్ తీగల పెట్టడం లాంటి చర్యలు తీవ్రంగా పరిగణించాలి. 2016లో మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం పిన్నారం అడవుల్లో వేటగాళ్ల ఉచ్చుకు మగపులి బలైంది. 2018లో తిప్పేశ్వర్ నుంచి ఆదిలాబాద్, కవ్వాల్ మీదుగా జైపూర్ మండలం శివ్వారం ఫారెస్ట్‌లోకి ప్రవేశించిన టైగర్‌ను కరెంట్‌షాక్‌తో చంపిన ఘటన అప్పట్లో సంచలనం సృష్టించింది. 2014 జనవరిలో కాగజ్‌నగర్ ఫారెస్ట్ రేంజ్‌లోని దరిగాం సమీపంలో కే4, కే15 అనే రెండు పులులు స్థానికుల విషప్రయోగానికి బలయ్యాయి. ఈ ఏడాది కాగజ్‌నగర్ డివిజన్ పెంచికల్‌పేట రేంజ్‌లోని నల్లకుంట అటవీ ప్రాంతంలో వేటగాళ్లు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి ఓ పులి చనిపోయింది. అనంతరం దాని చర్మం, గోళ్లు, పండ్లను ఎత్తుకెళ్లారు. దీంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి 24 గంటల పాటు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు.ఇటీవల రీంనగర్ రూరల్ మండలం బహదూర్‌ఖాన్‌పేట, చామన్‌పేట శివారులో పులి సంచారం కలకలం రేపింది. గ్రామానికి చెందిన రైతు పొలం వద్దకు వెళ్లగా.. ఒడ్డుపై జంతువు అడుగులు కనిపించాయి. అటవీశాఖ అధికారులు పొలం వద్దకు చేరుకొని అడుగుల గుర్తులు పులివేనని నిర్ధారించారు.బహదూర్‌ఖాన్‌పేటలోని ఓ మామిడితోటలో సైతం పులి అడుగులను గుర్తించారు. పులి సంచారంతో చామన్‌పల్లి, వెదురుగట్ట, చర్లబూత్కుర్, కొండాపూర్, ఐతరాజుపల్లి గ్రామాల ప్రజలు రాత్రి వేళ బయట తిరగొద్దని ఫారెస్ట్ ఆఫీసర్లు హెచ్చరించారు. ములుగు జిల్లా ప్రజలను పెద్ద పులులు కలవరపెడుతున్నాయి. రెండు రోజుల కింద మగ పులి, తాజాగా ఆడ పులి సంచారంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని అబ్బాపూర్ శివారు పంట పొలాల్లో పులి పాదముద్రలు గుర్తించినట్లు ఆఫీసర్లు తెలిపారు. మగపులి పందికుంట రేంజ్‌నుంతి సర్వీపూర్ మీదుగా వైల్డ్ లైఫ్ అటవీ ప్రాంతంలోకి వెళ్లిందని, సోమవారం వచ్చింది ఆడ పులి అని రేంజ్ ఆఫీసర్ డోలి శంకర్ తెలిపారు. పులుల సంచారంతో ములుగు, జాకారం, అబ్బాపూర్, పందికుంట గ్రామాల ప్రజలు, రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా వేటగాళ్ల రూపంలో పెద్దపులులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 36 నుంచి 45 వరకు పులులు ఉన్నాయని చెబుతున్నారు. పులులు సంచరిస్తున్న అటవీ ప్రాంతాల్లో ఎలాంటి ఉచ్చులు బిగించకూడదని, పులి కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

# కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే

**అయినా పట్టించుకోని సిఎం రేవంత్ రెడ్డి**

**జాగృతి ప్రజాబాటలో కవిత విమర్శలు**

సూర్యాపేట: తెలంగాణలో అభివృద్ధి పనులు జరగడం లేదని.. అయిన సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంతోనే ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయని ఆరోపణలు చేశారు. ఇవాళ(శనివారం) సూర్యాపేట జిల్లాలో జనం బాటలో భాగంగా కవిత పర్యటించారు. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు, రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈక్రమంలో ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కవిత. సూర్యాపేట జిల్లాలో అభివృద్ధి పనులు ఎక్కడవి అక్కడే ఆగిపోయాయని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. జిల్లా అభివృద్ధిలో ఎలాంటి పాత్ర పోషించాలనే విషయంపై తాను దృష్టి పెట్టానని చెప్పుకొచ్చారు. అర్వపల్లి మండలంలోని కేజీవీబీ స్కూల్‌ను పరిశీలించానని తెలిపారు. గత ఏడాదిలో తుపాను వచ్చి ఈ స్కూల్ మునిగిపోతే కలెక్టర్ వచ్చి పరిశీలించారని.. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు కవిత. రాష్ట్రంలో



పంట కాల్వల మెయింటెనెన్స్ సరిగా లేదని అన్నారు. కాల్వల్లో కంప చెట్లు పెరిగాయని చెప్పుకొచ్చారు. నీళ్లు రాక అన్నదాతలు ఇబ్బంది పడుతున్న పట్టించుకోరా అని ÷ర్ అయ్యారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగానికి కనీసం నిధులు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. కోదాడ వరకు నీళ్లు ఇచ్చే డిస్టిబ్యూటరీ కాల్వ 70 కిలోమీటర్లు ఉంటుందని... ఈ కాల్వను సరిగా మెయింటెనెన్స్ ఎందుకు చేయటం లేదని ప్రశ్నించారు. రుద్రమదేవి చెరువు పరిశీలించానని....700 ఎకరాల్లోని ఈ చెరువుకు గోదావరి నీళ్లు రావాల్సి ఉందని తెలిపారు. ఎస్సారెస్పీ స్టేజ్- 2లో భాగంగా నల్గొండ జిల్లాలో రిజర్వాయర్లు రావాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ ప్రాంత రైతాంగానికి మేలు జరిగేలా రిజర్వాయర్లు కట్టే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నించాలని కవిత కోరారు.

# గోదావరి జలాలు తాకట్టు పెట్టిన కెసిఆర్

నీళ్లపై సభలో సిరయస్‌గా చర్చ
లాబీల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల పచార్లు
సభ్యుల తీరుపై మండిపడ్డ సిఎం రేవంత్

హైదరాబాద్: తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రవర్తనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. శనివారం అసెంబ్లీలో 'నీళ్లు - నిజాలు'పై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జరుగుతున్న సమయంలో పలువురు ఎమ్మెల్యేలు సభలో ఉండకుండా లాబీల్లో తిరగడంపై సీఎం రేవంత్ సీరియస్‌గా స్పందించారు. ప్రభుత్వం కీలక అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న సమయంలో.. కొందరు ఎమ్మెల్యేలు సభకు గైర్హాజరు కావడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు. ఇది ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే అంశమనిపేర్కొన్నారు. ప్రజలు అసెంబ్లీ సమావేశాలను గమనిస్తున్న వేళ ఎమ్మెల్యేలు మరింత బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సభలో లేని ఎమ్మెల్యేల తీరు.. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాలపై చర్చ జరుగు తున్నప్పుడు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా సభలో ఉండాలని, ప్రజలకు జవాబుదారీతనం చూపించాల్సిన అవసరం ఉందని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ విప్‌లకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. వెంటనే లాబీల్లో ఉన్న ఎమ్మెల్యేలందరినీ సభలోకి పిలిపించాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విప్‌లను ఆదేశించారు. శాసనసభలో క్రమశిక్షణ, హాజరు తప్పనిసరని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు ప్రజల ముందుకు తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని సీఎం గుర్తు చేశారు. అలాంటి సమయంలో సభకు దూరంగా ఎమ్మెల్యేలు



ఉండటం సరైన పద్ధతి కాదని చెప్పుకొచ్చారు. ప్రతి ఎమ్మెల్యే పార్టీకి, ప్రభుత్వానికి జవాబుదారుడుగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు.

**కృష్ణానది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాలి**
**సభలో చర్చకు రాకుండా తప్పించుకున్న బిఆర్ఎస్**
**సభకు వచ్చి సలహాలు ఇవ్వాల్సిన కెసిఆర్ ఎక్కడ**
**పార్టీ కార్యాలయాల్లో కాదు..సభకు వచ్చి మాట్లాడాలి**
**శాసనసభలో 'నీళ్లు-నిజాలు'పై జరిగిన చర్చలో సిఎం రేవంత్**

హైదరాబాద్, కృష్ణానది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ హయాంలో తీరని అన్యాయం జరిగిందన్నారు. ఈ విషయంలో మాట్లాడాల్సిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యేల సభకు గైర్హాజరు కావడం దారుణమని సిఎం అన్నారు. శాసనసభలో 'నీళ్లు-నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా సీఎం మాట్లాడారు.ఉమ్మడి రాష్ట్రంలో, గత పదేళ్లలోనూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు అన్యాయం జరిగింది. ఎంతో అనుభవం ఉన్న మాజీ సీఎం సభకు వచ్చి సలహాలు, సూచనలు ఇస్తారనుకున్నా. కేసీఆర్.. నదీ జలాల గురించి మాట్లాడితే రాష్ట్రానికి ఉపయోగపడే సలహాలు చెప్తారనుకున్నా. సభల్లో మాట్లాడిన దానికంటే.. అసెంబ్లీలో మాట్లాడే మాటలకు విలువ ఉంటుంది. రెండేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు సభకు రాకపోవటం విచారకరం. గతంలో భారత రాష్ట్ర సమితి నేతలు అవమానించినా.. కాంగ్రెస్ నేతలు సభకు వచ్చి మాట్లాడేవారు. ప్రతిపక్ష నేతలు అసెంబ్లీలో మాట్లాడకుంటే .. అంతిమంగా ప్రజలకే అన్యాయం జరుగుతుంది. కృష్ణా జలాలపై చర్చను తెరపైకి తెచ్చిందే ప్రతిపక్ష నేత కేసీఆర్. పార్టీ కార్యాలయాల్లో మాట్లాడితే ప్రజల్లో గందరగోళం నెలకొంటుంది. అందుకే కేసీఆర్ మాట్లాడిన వెంటనే అసెంబ్లీలో చర్చ చేపట్టాం. కానీ, ఆయన మాత్రం సభకు రాలేదు. చట్టసభలంటే వారికి చిన్న చూపు' అని సీఎం అన్నారు. శాసనసభకు రాకుండా గులాబీ పార్టీ నేతలు తప్పించుకుతిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. బహిరంగ సభల్లో మాట్లాడటం కాదని.. సభకు రండి నిజాలు ఏంటో తేలుద్దామని సవాల్ విసిరారు. అసెంబ్లీలో కృష్ణా నది జలాలపై చర్చ పెట్టమని తాము అడగలేదని ప్రస్తావించారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ అడిగారని చెప్పుకొచ్చారు. అందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కృష్ణా నదీ జలాలపై చర్చిస్తున్నామని స్పష్టం చేశారు.కేసీఆర్ సభకు ఎందుకు రాలేదో కారణమే లేదని అన్నారు. హరీశ్‌రావుకు మాట్లాడే అవకాశాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చారని.. అయినా తాము సభకు రామని వెళ్లిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని తమను కోరారని.. అయితే మీ బట్టలు ఊడదీస్తామని ఒకరు, తోలు తీస్తామని మరొకరు మాట్లాడారని.. ఇప్పుడేమో కుంటిసాకులు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. సభకు వచ్చి చర్చలో పాల్గొంటే ఎవరి బట్టలు ఎవరు ఊడదీయాలో ప్రజలే తేల్చేవారని అన్నారు.

# వైసీపీ హయాంలో డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఏపీ

శ్రీకాకుళం: వైసీపీ హయాంలో ఏపీ డ్రగ్స్‌కి క్యాపిటల్‌గా ఉండేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో గిరిజనులను బలిపశువులను చేశారని ధ్వజమెత్తారు. దేశంలో ఎక్కడ డ్రగ్స్ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉండేవని విమర్శలు చేశారు. ఆ పరిస్థితి మారాలని ఈ మహమ్మారిపై యుద్ధం చేస్తున్నామని వ్యాఖ్యానించారు. ఇవాళ(శనివారం) శ్రీకాకుళం ఇచ్ఛాపురంలో అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు సభ జరిగింది. ఈ సభకు హోంమంత్రి అనిత, రామ్మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు రామ్మోహన్ నాయుడు. ఏపీని ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంచడానికి చంద్రబాబు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతున్నారని చెప్పుకొచ్చారు. ఈ కృషిలో ఆంధ్రప్రదేశ్ పోలీసుల పని తీరు వర్ణించలేనిదని కొనియాడారు. గతంలో పోలీసులను రాజకీయ వేధింపులకు వాడుకునే వారని విమర్శించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో పోలీసులకు శిక్షించడం మాత్రమే కాదని.. శిక్షణ ఇవ్వడం కూడా తెలుసు అనేలా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఒకప్పుడు పంజాబ్ వ్యవసాయానికి ప్రసిద్ధిగా ఉండేదని ప్రస్తావించారు. ఇప్పుడు పంజాబ్‌లో అడుగడుగునా డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని విమర్శించారు. పంజాబ్ రాష్ట్రం పూర్తిగా నాశనం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్‌లా

ఏపీ మారకూడదనే తాము కంకణం కట్టుకున్నామని చెప్పుకొచ్చారు రామ్మోహన్ నాయుడు. గతంలో నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మన తల్లుల ఆవేదన చూశామని అన్నారు. తమకేం వద్దని.. రాష్ట్రంలో డ్రగ్స్ లేకుండా చేస్తే చాలని మన తల్లులు లోకేశ్‌ని కోరారని తెలిపారు. ప్రతీ ఇంట్లో డ్రగ్స్‌కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మన ఇంట్లోనే కాదని.. పక్క ఇంట్లో కూడా ఎవరైనా డ్రగ్స్ వాడితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పిల్లలు ఒకరిని చూసి ఇంకొకరు నేర్చుకుంటారని అన్నారు. డ్రగ్స్ వాడకం కూడా అలాగే ఉంటుందని చెప్పుకొచ్చారు. సిగరెట్, డ్రగ్స్ వాడకం స్టైల్ కాదని.. నిజాయితీగా ఉండటం మాత్రమే అసలు సిసలైన్ స్టైల్ అని పేర్కొన్నారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనేది పిల్లల నినాదం కావాలని సూచించారు. శ్రీకాకుళం అంటే లేబర్ ప్రాంతం కాకూడదని తెలిపారు రామ్మోహన్ నాయుడు. శ్రీకాకుళం అభివృద్ధికి అడ్డా కావాలని సూచించారు. శ్రీకాకుళం జిల్లాపై సీఎం చంద్రబాబు ప్రత్యేక ఫోకస్ పెట్టారని పేర్కొన్నారు. కేందప్రభుత్వం కూడా శ్రీకాకుళం అభివృద్ధికి సహాయం చేస్తోందని వెల్లడించారు. డ్రోన్స్ సాయంతో డ్రగ్స్ పంటలను గుర్తించామని తెలిపారు. డ్రగ్స్‌కి బదులు ఇప్పుడు మంచి పంటలు పండిస్తున్నామని వివరించారు. ఇచ్ఛాపురంలో చాలా కార్యక్రమాలు చేశామని తెలిపారు. ఇప్పుడు అభ్యుదయ సైకిల్ యాత్ర ముగింపు యాత్ర నిర్వహించామని.. ఈ ముగింపు యాత్రను పోలీసులు చాలా గొప్పగా ఏర్పాటు చేశారని రామ్మోహన్ నాయుడు ప్రశంసించారు.

# అప్‌డేట్ ఇచ్చిన మేకర్స్!



తెలుగు సినిమా ఇండస్ట్రీలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అంటేనే ఒక బ్రాండ్. ఆయన పేరు వినిపిస్తే చాలు అభిమానుల్లో ఉత్సాహం ఒక్కసారిగా రెట్టింపు అవుతుంది. ముఖ్యంగా దర్శకుడు హరీష్ శంకర్‌తో కలిసి పవన్ చేసిన గబ్బర్ సింగ్ సినిమా అప్పట్లో బాక్సాఫీస్ దగ్గర స ృష్టించిన సంచలనం ఇప్పటికీ ఫ్యాన్స్ మర్చిపోలేరు. పవన్ మాస్ డైలాగ్స్, స్టైలిష్ మేనరిజమ్స్, పోలీస్ పాత్రలో ఆయన ఎనర్జీ, అన్నీ కలసి గబ్బర్ సింగ్‌ని ఇండస్ట్రీ హిట్‌గా నిలబెట్టాయి. ఆ సినిమా పవన్ కెరీర్‌లోనే కాదు, టాలీవుడ్ మాస్ ఎంటర్‌టైనర్స్ లిస్టులోనూ ప్రత్యేక స్థానం సంపాదించింది. అదే కారణంగా ఈ కాంబో మళ్లీ కలుస్తుందన్న వార్త మొదటి నుంచే భారీ అంచనాలు పెంచింది.

ఆ అంచనాలకు తగ్గట్టుగానే తెరకెక్కుతున్న చిత్రం ‘ఉస్తాద్ భగత్ సింగ్’. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. పవన్ కళ్యాణ్ సరసన రాశి ఖన్నా, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు. సంగీతాన్ని రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ అందిస్తున్నారు. పవన్ హరీష్ శంకర్ కాంబినేషన్, మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణ విలువలు, డీఎస్పీ మ్యూజిక్ కలిసి ఈ సినిమాపై భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి. షూటింగ్ దశ నుంచే ఈ మూవీపై సోషల్ మీడియాలో చర్చలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ బిగ్ అప్‌డేట్‌తో మేకర్స్ పవన్ ఫ్యాన్స్‌కు సూపర్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ‘ఉస్తాద్ భగత్ సింగ్’ ఈ సమ్మర్‌లో థియేటర్లలోకి రాబోతోంది అని అధికారికంగా ప్రకటించారు. 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాటు విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అభిమానుల్లో కొత్త జోష్ నింపింది. “ఈ సమ్మర్‌లో థియేటర్లలో కూర్చుని మాసివ్ ట్రీట్‌ను అనుభవించడానికి సిద్ధంగా ఉండండి” అంటూ మేకర్స్ ఇచ్చిన హింట్‌తో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

ఈ పోస్టర్ రిలీజ్ అయిన కొన్ని గంటల్లోనే సోషల్ మీడియాలో వైరల్ కావడం, ఫ్యాన్స్ నుంచి భారీ రెస్పాన్స్ రావడం ఈ సినిమా క్రేజ్‌ను మరోసారి నిరూపించింది. ప్రస్తుతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనులను వేగంగా పూర్తి చేస్తోంది.

ఇక సినిమాపై అంచనాలు పెరగడానికి మరో ప్రధాన కారణం ఫస్ట్ సింగిల్ ‘దేఖ్‌లేంగే సాలా’. ఈ పాట విడుదలైన వెంటనే ట్రెండింగ్‌లోకి వెళ్లింది. పవన్ కళ్యాణ్ మాస్ ఇమేజ్‌కు తగ్గ లిరిక్స్, డీఎస్పీ ఎనర్జిటిక్ బీట్‌లు, ముఖ్యంగా శ్రీలీలతో కలిసి పవన్ వేసిన డ్యాన్స్ స్టెప్పులు అభిమానులను ఫుల్ జోష్‌లోకి తెచ్చాయి. విజిల్స్, సీటీలతో థియేటర్లు ఊగిపోతాయనే నమ్మకం ఫ్యాన్స్‌లో బలంగా కనిపిస్తోంది. మొత్తానికి గబ్బర్ సింగ్ తర్వాత పవన్, హరీష్ శంకర్ కాంబోలో వస్తున్న ‘ఉస్తాద్ భగత్ సింగ్’ ఈ సమ్మర్‌కు మాసివ్ మాస్ ట్రీట్‌గా మారనుందన్న అంచనాలు బలంగా ఉన్నాయి. తాజా అప్‌డేట్‌తో పవర్ స్టార్ అభిమానులు ఇప్పటికే సెలబ్రేషన్స్ మొదలుపెట్టేశారు.

# ప్రభాస్‌కి ఫిట్టింగ్!



తనదైన కామెడీ టైమింగ్, వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల్లో ప్రత్యేక క్రేజ్ సంపాదించుకున్న నవీన్ పొలిశెట్టి తాజా చిత్రం అనగనగా ఒక రాజు. కల్యాణ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి కథానాయికగా నటించారు. షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా జనవరి 14న విడుదల కానుంది. ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్న నవీన్ మాట్లాడుతూ, ఈ సినిమాలో తనను పూర్తిగా కొత్తగా చూస్తారని తెలిపారు. గోదావరి యాసతో కూడిన వెటకారమైన పాత్ర ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని అన్నారు. అలాగే ప్రభాస్, చిరంజీవి తనకు స్ఫూర్తి అని వెల్లడించారు. తెలుగు సినీ పరిశ్రమలో తనదైన శైలితో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ నటుడు నవీన్ పొలిశెట్టి. ‘ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ’తో క్రైమ్%--%కామెడీకి కొత్త డైమెన్షన్ ఇచ్చిన ఆయన ‘జాతిరత్నాలు’తో మాస్ ఆడియెన్స్‌ను విపరీతంగా ఆకట్టుకున్నారు. ఆ తర్వాత ‘మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి’లో క్లాస్, మల్టీప్లెక్స్ ప్రేక్షకులను పలకరించారు. తక్కువ సినిమాలే చేసినా, ప్రతి పాత్రలో కొత్తదనం చూపించడమే నవీన్‌కు ఉన్న అసలైన క్రేజ్. డైలాగ్ డెలివరీ, టైమింగ్, పాత్రలో లీనమయ్యే విధానం వల్ల యువతలో ఆయనకు బలమైన ఫ్యాన్‌బేస్ ఏర్పడింది.

ఇప్పుడు అదే జోష్‌తో నవీన్ నటిస్తున్న తాజా చిత్రం ‘ అనగనగా ఒక రాజు ’. కల్యాణ్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి కథానాయికగా నటించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీని సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి మేకర్స్ సిద్ధమయ్యారు. వినోదానికి పెద్దపీట వేసిన ఈ కథలో, గోదావరి ప్రాంతానికి చెందిన యువకుడి పాత్రలో నవీన్ కనిపించనున్నాడు. ఆ పాత్రలో ఉండే వెటకారం, సింప్లిసిటీ, స్థానిక యాస ప్రేక్షకులకు కొత్త అనుభూతినిస్తాయని చిత్ర బ ృందం చెబుతోంది.

చిత్ర ప్రచారంలో భాగంగా ఇటీవల జరిగిన ఓ ఈవెంట్‌లో నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. “ప్రతి సినిమా చేస్తున్నప్పుడు, నేను ఇంతకు ముందు చేసిన పాత్రలు గుర్తుకు రాకూడదన్న ఛాలెంజ్ ఉంటుంది. ‘ఏజెంట్ సాయి’ తర్వాత బయటికి వెళ్తే అందరూ అదే పేరుతో పిలిచేవారు. అప్పుడు ‘జాతిరత్నాలు’లో జోగిపేట శ్రీకాంత్ పాత్ర చేశాను. అది మాస్‌కు దగ్గరైంది. తర్వాత మల్టీప్లెక్స్ ఆడియెన్స్ కోసం ‘మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి’ చేశాను. ఇప్పుడు ‘అనగనగా ఒక రాజు’లో నన్ను పూర్తిగా కొత్తగా చూస్తారు. ఈ సినిమా చూస్తే గత పాత్రలు గుర్తుకు రావు” అని అన్నారు. మీనాక్షి చౌదరి గురించి మాట్లాడుతూ, “సంక్రాంతి అంటే భోగి మంటలు, పతంగులు ఎలా కామన్‌గా ఉంటాయో.. మీనాక్షి సినిమా కూడా కామన్‌గా మారిపోయింది. ఈ సినిమాకు మీనాక్షి సరిగ్గా సరిపోయింది. చారులత పాత్రకు ఆమె పర్‌ఫెక్ట్” అంటూ ప్రశంసించారు. అలాగే తన వ్యక్తిగత జీవితంపై సరదాగా స్పందిస్తూ, “ప్రభాస్ అన్నయ్య పెళ్లి చేసుకున్న మరుసటి రోజు 12 గంటలకు నేనూ పెళ్లి చేసుకుంటా” అని నవ్వులు పూయించారు.

# నటుడిగా మెప్పిస్తాడా!





సంగీత ప్రపంచంలో తనదైన మ్యాజిక్‌తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఎ.ఆర్. రెహమాన్ ఇప్పుడు నటుడిగా మారనున్నారు. మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ సినిమా పెద్దిలోని “చికిరి.. చికిరి” సాంగ్‌తో మరోసారి తన స్టామినా చూపిన రెహమాన్, తాజాగా మూన్ వాక్ సినిమాలో కీలక పాత్రలో నటించనున్నట్లు సమాచారం. మనోజ్ ఎన్.ఎస్. దర్శకత్వంలో, బిహైండ్ ఉడ్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ప్రభుదేవా ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాలో రెహమాన్ ఫుల్ లెంగ్త్ క్యారెక్టర్‌లో, సినిమా దర్శకుడి పాత్రలో కనిపించనున్నారని తెలుస్తోంది.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న రెహమాన్ అభిమానులకు ఆయన సంగీతం ఓ భావోద్వేగ అనుభూతి. ఆయన కంపోజ్ చేసిన పాటలు భాష, దేశం అనే తేడా లేకుండా అందరి మనసులను తాకుతాయి. రెండు ఆస్కార్ అవార్డులు, గ్రామీ, గోల్డెన్ గ్లోబ్ వంటి ప్రతిష్ఠాత్మక అవార్డులు అందుకోవడం ద్వారా ఆయన స్థాయి ఏమిటో మరోసారి రుజువు అయింది. సంగీత దర్శకుడిగానే కాకుండా గాయకుడిగా కూడా తనదైన ముద్ర వేసిన రెహమాన్, ప్రతి తరానికి నచ్చే మ్యూజిక్ ఇవ్వడంలో దిట్ట.

తాజాగా మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న ‘పెద్ది’ సినిమాలోని “చికిరి.. చికిరి” పాటతో మరోసారి తన మ్యాజిక్‌ను చూపించారు. సినిమా రిలీజ్‌కు ముందే ఈ సాంగ్ 100 మిలియన్ వ్యూస్ సాధించడం ఆయన క్రేజ్‌కు నిదర్శనం.

ఇప్పటికే సంగీత దర్శకుడిగా తిరుగులేని స్థాయికి చేరుకున్న రెహమాన్, ఇప్పుడు నటుడిగా మారబోతున్నారన్న వార్త అభిమానులను ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఇప్పటివరకు కొన్ని ఆల్బమ్స్‌లో, స్టేజ్ షోలలో మాత్రమే కనిపించిన రెహమాన్, పూర్తి స్థాయిలో నటుడిగా తెరపై కనిపించలేదు.

అయితే తాజాగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, ఆయన త్వరలో ఓ సినిమాలో కీలక పాత్రలో నటించనున్నారు. రచయిత, దర్శకనిర్మాత మనోజ్ ఎన్.ఎస్. తన ‘బిహైండ్ ఉడ్స్’ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ‘మూన్ వాక్’ చిత్రంలో రెహమాన్ ఓ ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమాలో ప్రముఖ నటుడు, కొరియోగ్రాఫర్, దర్శకుడు ప్రభుదేవా కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రత్యేకత ఏమిటంటే, ‘మూన్ వాక్’లో రెహమాన్ ఫుల్ లెంగ్త్ క్యారెక్టర్‌లో దర్శనమివ్వనున్నారని తెలుస్తోంది. ఆయన పోషించబోయే పాత్ర ఓ సినిమా దర్శకుడిగా ఉండనుందని సమాచారం.


# ఇంట్రెస్టింగ్ కామెంట్స్



కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చి దక్షిణాది సినిమాల్లో తనకంటూ ప్రత్యేక స్థానం సంపా దించుకుంటున్న నటి ఆషికా రంగనాథ్ ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. కన్నడ చిత్రం క్రేజీ బాయ్‌తో హీరోయిన్‌గా పరిచయమైన ఆషికా, తొలి సినిమాతోనే యూత్ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటిస్తూ కన్నడలో క్రేజీ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, కథకు అవసరమైన పాత్రల్లోనూ మెప్పించగల నటిగా ఆమెకు అక్కడ మంచి మార్కెట్ ఏర్పడింది. ఈ విజయం ఆమెకు ఇతర భాషల్లోనూ అవకాశాలు తెచ్చిపెట్టింది.ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆషికా తన వ్యక్తిగత జీవితంపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా పెళ్లి విషయం లో ఆమె చెప్పిన మాటలు అభిమానులను ఆకట్టుకున్నాయి. “నన్ను గౌరవించే వ్యక్తి కావాలి. నా కెరీర్‌ను అర్థం చేసుకుని, నటనపై ఉన్న నా ప్యాషన్‌ను ప్రోత్సహించే మనసుండాలి” అని ఆషికా చెప్పింది. లైఫ్ పార్ట్‌నర్ విషయంలో లుక్స్ కంటే వ్యక్తిత్వం, మెంటాలిటీ, నిజాయితీ, బాధ్యత చాలా ముఖ్యమని స్పష్టం చేసింది. కుటుంబ విలువలను గౌరవించే వ్యక్తి కావాలన్న ఆమె అభిప్రాయం చాలామందికి నచ్చింది.అంతేకాదు తన జీవిత భాగస్వామి కేరింగ్‌గా, లవింగ్‌గా ఉండాలని, చిన్న చిన్న విష యాల్లో కూడా శ్రద్ధ చూపించే మనసుండా లని చెప్పింది. పరిశుభ్రత విషయంలో రాజీ పడనని, క్లీన్ హ్యాబిట్స్ ఉండ‌టం వ్యక్తిత్వాన్ని ప్రతి బింబిస్తుందని అభిప్రాయ పడింది. సరదాగా మాట్లాడుతూ, తాను చూసిన వారిలో కళ్యాణ్ రామ్ “హస్బెండ్ మెటీరియల్” అని చెప్పడం కూడా వైరల్ అయింది. అయితే ఇప్పట్లో పెళ్లిపై ఎలాంటి తొందర లేదని, పూర్తిగా కెరీర్‌పైనే దృష్టి పెట్టానని ఆషికా క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుతం తెలుగులో ఆషికా రంగనాథ్ బిజీ హీరోయిన్‌గా మారుతోంది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా, మల్లిడి వశిష్ట దర్శకత్వంలో తెరకెక్కు తున్న సోషియో ఫాంటసీ చిత్రం విశ్వంభరలో ఆమె కీలక పాత్రలో నటిస్తోంది. అలాగే మాస్ మహారాజా రవితేజ హీరోగా రూపొందుతున్న భర్త మహాశయులకు విజ్ఞప్తి సినిమాలో కూడా ఆషికా హీరోయిన్‌గా నటిస్తోంది. నాగార్జున, చిరంజీవి, రవితేజ వంటి సీనియర్ స్టార్ హీరోల సరసన వరుసగా అవకాశాలు రావడం ఆమె కెరీర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లే సూచనలుగా సినీ వర్గాలు భావిస్తు న్నాయి.

# పక్కా మాస్ సాంగ్!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం పెద్దిపై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి విడుదలైన తొలి పాట “చికిరి చికిరి” యూట్యూబ్‌లో 100 మిలియన్ వ్యూస్ దాటి సంచలనం స ృష్టించింది. ఐదు భాషల్లో విడుదలైన ఈ సాంగ్ మొత్తం 150 మిలియన్‌కు పైగా వ్యూస్ సాధించింది. ఈ విజయంతో ఇప్పుడు రెండో సింగిల్‌పై భారీ బజ్ నెలకొంది. తాజా టాక్ ప్రకారం, ఈ పాట పక్కా మాస్ స్టైల్‌తో పాటు ఎమోషనల్ షేడ్స్ కలిగి ఉండనుంది. వ ృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ భాగస్వాములుగా ఉండటం సినిమాకు మరింత బలం చేకూర్చింది. చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, జగపతిబాబు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆస్కార్ విజేత ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ హైప్‌ను మరింత పెంచింది ‘పెద్ది’ నుంచి విడుదలైన తొలి పాట ‘చికిరి చికిరి’. సినిమా విడుదలకు ముందే ఈ సాంగ్ దేశవ్యాప్తంగా సంచలనం స ృష్టించింది. విడుదలైన కొద్ది రోజుల్లోనే యూట్యూబ్, మ్యూజిక్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో ఇప్పుడు అందరి ద ృష్టి ‘పెద్ది’ రెండో సింగిల్‌పై పడింది. ‘చికిరి చికిరి’ సక్సెస్ తర్వాత సెకండ్ సాంగ్ ఎప్పుడెప్పుడు వస్తుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా బజ్ ప్రకారం, ఈ రెండో పాట పూర్తిగా పక్కా మాస్ స్టైల్‌లో ఉండబోతుందట. ఇప్పటికే ఈ పాట చిత్రీకరణ పూర్తయిందని, ఇందులో రామ్ చరణ్ దాదాపు 500 మంది గ్రూప్ డ్యాన్సర్లతో కలిసి స్టెప్పులు వేయనున్నారని సమాచారం. అంతేకాదు, ఈ సాంగ్‌లో జాన్వీ కపూర్ కూడా కనిపించనుందనే టాక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



# పొలిటికల్ డ్రామా



రాజకీయ క్రీడలు, ఉన్నత స్థానాన్ని పొందడానికి వేసే ఎత్తుగడలు, అవకాశవాద రాబందుల మోసం తనకు నచ్చక పోయినా.. వారసత్వాన్ని ఎవరో ఒకరి సమర్థ భుజాలపై మోయాల్సిన అవసరం ఉన్నందున, తాను ఆ బాధ్యతను చేపట్టాల్సి వచ్చిందని చెబుతాడు. తన దివంగత తండ్రి స్మారక చిహ్నాన్ని సందర్శించడానికి వెళ్తున్నట్లు విశ్వక్ సేన్ పాత్రను పరిచయం చేశారు. అక్కడ అతను మ ృతదేహంపై మూత్ర విసర్జన చేసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడం వైవిధ్యంగా ఉంది. ఆ తర్వాత రాజకీయ నాయకుల మధ్య అతను తుపాకీ పట్టుకొని కనిపించడం, తన గదిలో కాల్పులు జరగడం వంటి దృశ్యాలు ఉత్కంఠను పెంచాయి. క్రూరంగా, రూథిగా, దుఃఖంతో నలిగిపోయిన, మనసు విరిగిపోయిన, మొరటు వ్యక్తిగా విశ్వక్ సేన్ మెప్పించారు. ఆయన లుక్, నటన, స్క్రీన్ ప్రెజెన్స్ ఈ పొలిటికల్ డ్రామాపై ఆసక్తిని మరింత పెంచుతున్నాయి. నటనా నైపుణ్యం, కళ్లలో కనిపించే తీవ్రత, నడక, బాడీ లాంగ్వేజ్‌తో పాత్రలో పూర్తిగా లీనమైపోయిన తీరు ఈ చిత్రంపై అంచనాలను, ఉత్సుకతను పెంచుతోంది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.